www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews    akshithatelugudaily

సంపుటి : 14   సంచిక : 121 | మంగళవారం 19, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# కష్టపడ్డోళ్లకు నామినేటెడ్ పదవులు



- మూడు గంటల పాటు జరిగిన పీఏసీ సమావేశం
- ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో చర్చ
- అర్హులైన ప్రతి ఒక్కరికి 6 హామీలు అందజేస్తామని స్పష్టం
- తెలంగాణ నుంచి ఎంపీగా సోనియా పోటీ చేయాలని పీఏసీ ఏకగ్రీవ తీర్మానం

2లో

తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ముగిసింది. గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి ఠాక్రే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ప్రధానంగా 5 అంశాల ఎజెండాగా పీఏసీ సమావేశం సాగింది. ముందుగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్‌లుగా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు చెప్తూ తీర్మానం చేశారు.

## పీఏసీలో చర్చించిన అంశాలేంటో వెల్లడించిన షబ్బీర్ అలీ



మూడు గంటల పాటు జరిగిన పీఏసీ సమావేశంలో పలు అంశాలపై చర్చించామని.. మూడు తీర్మానాలు చేశామని పీఏసీ కన్వీనర్ షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపామన్నారు. ప్రచారానికి వచ్చిన ఏఐసీసీ అగ్రనాయకులందరికి ధన్యవాదాలు తెలిపామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు పోటీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశామని తెలిపారు.

## ‘స్వరవేద్ మహా మందిర్ ధామ్’ను ప్రారంభించిన మోడీ

వారణాసి, అక్షిత ప్రతినిధి :

వారణాసిలో నిర్మించిన ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన మందిరాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నేడు ప్రారంభించారు. ‘స్వరవేద్ మహా మందిర్ ధామ్’ పేరిట ఈ ధ్యాన మందిరం నిర్మించారు. ఇక్కడ ఏకకాలంలో 20 వేల మంది ధ్యానం చేసుకోవచ్చు. ఈ ధ్యాన మందిరాన్ని ఏడు అంతస్తుల్లో నిర్మించారు. రామాయణ, మహాభారత కావ్యాలను ప్రతిబింబించే కళాకృతులు ఈ మహా మందిరంలో అడుగడుగునా



దర్శనమిస్తాయి. ఈ ధ్యాన మందిరం నిర్వాహకులు స్వతంత్ర దేవ్ మహరాజ్, విజ్ఞానంద్ దేవ్ మహరాజ్ దీనికి సంబంధించిన విశేషాలను ప్రధాని మోడీకి వివరించారు. ధ్యాన మందిరం పైకప్పు కమలం ఆకృతిలో ఉండడంతో ఆసక్తిగా తిలకించిన ప్రధాని పై కప్పు అలా ఏర్పాటు చేయడంతో ఏదైన ప్రత్యేకత ఉందా అని నిర్వహకులను ప్రశ్నించి వారి నుంచి వివరాలను సేకరించారు. ప్రారంభోత్సవ అనంతరం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తో కలిసి మోడీ ధ్యాన మందిరం మొత్తం కలియది రిగారు.



## 24/7 నల్గొండ ప్రజలకు అందుబాటులో ఉంటా

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

పేదవారి కన్నీరు తుడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరవై ఏళ్ళు ఒక లెక్కా.. ఇప్పుడు ఒక లెక్కా.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామన్నారు. నల్గొండలో గుండాయిజం, రౌడీయిజం లేకుండా చేస్తానన్నారు. “24/7 నల్గొండ ప్రజలకి అందుబాటులో ఉంటా. మీరు ఎప్పుడైనా మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని నా 4 నెంబర్ క్వార్టర్‌కు, సెక్రటరేట్‌లో 5వ ఫ్లోర్‌లోని నా ఆఫీస్‌కు రావొచ్చు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం” స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతీ సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. బెల్ట్ షాపులను మూయిస్తామని గంజాయి గ్యాంగుల ఆట కట్టిస్తామన్నారు. ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు.

## సీపీఐతో పొత్తు వలనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారం



వార్త 2లో

## 33 మంది ఎంపీలు సస్పెండ్..



వార్త 2లో

## నిజామాబాద్‌లో సంచలనం..

### ఒకే కుటుంబంలో ఆరుగురు హతం

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :

జిల్లాలో సంచలన ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. ఇంటి కోసం స్నేహితుడు ఇంతటి దారుణానికి పాల్పడ్డాడు. నిందితుడు ప్రశాంత్ తన స్నేహితుడు ప్రసాద్ కుటుంబంలో ఆరుగురిని దారుణంగా హతమార్చాడు. మాక్లూర్‌కు చెందిన నిందితుడు ప్రశాంత్ వారం వ్యవధిలో వరుసగా హత్యలు చేశాడు. జిల్లాలో వరుస హత్యలు తీవ్ర కలకలం రేపాయి. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు ప్రశాంతను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

## భారీగా డ్రగ్స్ పట్టుకున్న రాచకొండ పోలీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల సరఫరాపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల అక్రమ సరఫరాపై చాలా సీరియస్ గా తనిఖీలు నిర్వహిస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సప్లై చేసినా.. కొనుగోలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.. పబ్ లు , బార్ లు, క్లబ్ లను సైతం వదలకుండా స్నిపర్ డాగ్స్ సహాయంతో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. తాజాగా తాజాగా అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠాను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో



భాగంగా ఇద్దరు నిందితులను మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. . వారినుంచి 2.8 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. మూడున్నర కిలోల 45 గ్రాముల పప్పుస్ట్రాను సీజ్ చేశామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.




## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శీతకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కాసేపటి క్రితమే హైదరాబాద్‌కి వచ్చారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి వచ్చారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీజీపీ రవి గుప్తా సాదర స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ముర్ము వెళ్లనున్నారు. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఈ నెల 23వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ ఐదు రోజుల్లో రాష్ట్రపతి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.



# కష్టపడ్డోళ్లకు నామినేటెడ్ పదవులు

## సీపీఐతో పొత్తు వలనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారం

## నారాయణ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీపీఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. సీపీఐతో పొత్తు వలనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బతికుండగానే ఏపీ సీఎం జగన్ సమాధి కట్టుకున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికార మార్పిడి ఖాయమని నారాయణ స్పష్టం చేశారు. ధరణి పేరుతో కేసీఆర్ చేసిన మోసం కంటే జగన్ ఎక్కువ తప్పులు చేస్తున్నారన్నారు. తెలంగాణ, ఏపీలో ఒక్కో లోక్‌సభ స్థానంలో సీపీఐ పోటీ చేస్తుందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తు లేకపోవడం వల్లే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం దీన్ని గుణపాఠంగా తీసుకోవాలని తెలిపారు. రాజస్తాన్, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఒంటెద్దు పోకడల వల్లే ఓడిపోయిందన్నారు. తెలంగాణలో అందరినీ కలుపుకుపోయింది కాబట్టి కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇండియా కూటమి ఎంత అవసరమో.. కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కలుపుకొని పోవడం కాంగ్రెస్‌కు అంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. పాస్‌బుక్‌లో జగన్ ఫోటోలు ఎందుకు? శాశ్వత ముఖ్యమంత్రి కాదు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సీఎం జగన్ సమాధి రాయి వేసుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీ తెలుగు ప్రజానీకానికి వ్యతిరేకంగా ఉందన్నారు. బీజేపీకి అనుకూలంగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పూరితంగా కాకుండా వర్క్ పూరితంగా మార్పులు చేసుకోవచ్చున్నారు. పదవి విరమణ పొందిన అధికారులకు ఏ బాధ్యతలు కట్టబెట్టకూడదని నారాయణ పేర్కొన్నారు.

## 33 మంది ఎంపీలు సస్పెండ్..

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్‌లో గతవారం చోటుచేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై విపక్షాల నిరసనలతో సోమవారం కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో కార్యకలాపాలు స్తంభించాయి. లోక్‌సభలో ఆందోళన చేస్తున్న విపక్ష ఎంపీలపై స్పీకర్ మరోసారి సస్పెన్షన్ వేటు వేశారు. కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరి సహా 33 మందిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. వీరిలో 30 మందిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురి సస్పెన్షన్ అంశం పెండింగ్‌లో ఉన్నట్టు అధికారిక వర్గాల సమాచారం. ఎంపీలు కె. జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీఖ్ స్పీకర్ పోడియంను ఎక్కి నినాదాలు చేశారు. వీరి సస్పెన్షన్‌కు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరీ, ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగొయ్, డీఎంకే ఎంపీలు ఎ.రాజా, టీఆర్ బాలు, దయానిధి మారన్, టీఎంసీ ఎంపీలు సౌగతా రాయ్, కల్యాణ్ బెనర్జీ, కకోలి ఘోష్, శతాబ్ది రాయ్ తదితరులు ఉన్నారు. సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. కాగా.. లోక్‌సభలో ఇప్పటికే 13 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. దీంతో ఈ సమావేశాల్లో ఇప్పటివరకు మొత్తం 46 మందిని లోక్‌సభ నుంచి సస్పెండ్ చేసింది. మరోవైపు, రాజ్యసభలో టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రియెన్‌పై ఈ శీతాకాల సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమల్లో ఉంది.

## తెలంగాణలో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన జూనియర్ డాక్టర్లు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు జూనియర్ డాక్టర్లు. ఈ సందర్భంగా రేపట్నుంచి విధులకు హాజరు కాబోమని జూడాలు ప్రకటించారు. గత మూడు నెలలుగా స్టైపెండ్ ఇవ్వకపోవడంతో రేపటి నుంచి జూ.డాలు సమ్మెకు పిలుపునిచ్చారు. కాగా.. రేపటి నుండి సమ్మె చేస్తామని ప్రభుత్వానికి వారు నోటీస్ ఇచ్చారు. ఈ క్రమంలో వైద్య సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యార్థులు 10వేల మంది వరకు ఉంటారు. అందులో.. గవర్నమెంట్ హాస్పిటల్ లో ఇంటర్న్ షిప్ చేస్తున్న హౌస్ సర్జన్లు 2500 మంది ఉంటారు. పీజీ స్పెషాలిటీ విద్యార్థులు(జూ.డా) 4000 మంది ఉంటారు. సీనియర్ రెసిడెంట్లు 1500 ఉంటారు. ఇదిలా ఉంటే.. రేపటి నుండి జూడాలు సమ్మెకు దిగుతు ండడంతో గాంధీ ఆసుపత్రిలో పేషేంట్స్ కు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ప్రత్యమ్నాయా ఏర్పాట్లు చేసామని గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం నాడు బహిరంగ లేఖ రాశారు. లేఖలో ఆయన ఏం పేర్కొన్నారంటే.. "మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయం. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను బండి సంజయ్ లేఖలో ప్రస్తావించారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లించాలి. నీలోజిపల్లి నుంచి నందిగామ, ఆగ్రహారం వరకు ఇండస్ట్రీయల్ కారిడార్‌ను, స్కిల్ డెవలెప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చేయండి. అర్హత లేకున్నా మిడ్ మానేరు ముంపు ప్యాకేజీ పరిహారం తీసుకున్న రాజ్యసభ సభ్యులు సంతోష్ రావుతో పాటు మాజీ సీఎం కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలి. తక్షణమే సంబంధిత శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలి. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా అకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలి" అని బండి సంజయ్ సూచించారు.



## మూడు గంటల పాటు జరిగిన పీఏసీ సమావేశం

## ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో చర్చ

## అర్హులైన ప్రతి ఒక్కరికి 6 హామీలు అందజేస్తామని స్పష్టం

## తెలంగాణ నుంచి ఎంపీగా సోనియా పోటీ చేయాలని పీఏసీ ఏకగ్రీవ తీర్మానం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ముగిసింది. గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి ఠాక్రే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ప్రధానంగా 5 అంశాల ఎజెండాగా పీఏసీ సమావేశం సాగింది. ముందుగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్‌లుగా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు చెపుతూ తీర్మానం చేశారు. అలాగే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో



తెలంగాణ నుంచి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పోటీ చేయాలని పీఏసీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సమావేశానికి సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , కన్వీనర్ షబ్బీర్ అలీ, వి. హనుమంతరావు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

ఐదు అంశాల ఎజెండాగా...

1. అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పీఏసీ
2. తెలంగాణ కాంగ్రెస్ గెలుపు కు కృషి చేసిన ఏఐసీసీ నేతలకు ధన్యవాదాలు తెలిపిన పీఏసీ
3. 6 గ్యారంటీల అమలుపై చర్చ
4. లోక్‌సభ ఎన్నికల వ్యూహంపై చర్చించిన పీఏసీ
5. సోనియా గాంధీని ఎంపీగా తెలంగాణ నుంచి పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసిన పీఏసీ

## పీఏసీలో చర్చించిన అంశాలేంటో వెల్లడించిన షబ్బీర్ అలీ

మూడు గంటల పాటు జరిగిన పీఏసీ సమావేశంలో పలు అంశాలపై చర్చించామని.. మూడు తీర్మానాలు చేశామని పీఏసీ కన్వీనర్ షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపామన్నారు. ప్రచారానికి వచ్చిన ఏఐసీసీ అగ్రనాయకులందరికి ధన్యవాదాలు తెలిపామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు పోటీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశామని తెలిపారు. అలాగే 6 హామీల అమలుపై చర్చ చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితి గతులపై భట్టి విక్రమార్క వివరించారని.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో చర్చ పెట్టనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ అవకతవకలపై చర్చ జరిపామన్నారు. రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ గృహాలు, గ్యాస్ ధర రూ.500పై చర్చించినట్లు చెప్పారు. ఈ నెల 28 నుంచి గ్రామ సభలు పెట్టి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం పార్లమెంటుల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. పీఏసీ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ.. నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డవారికి నామినేటెడ్ పదవులు దక్కుతాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 హామీలు అందజేస్తామని స్పష్టం చేశారు.

## దళిత బంధు యూనిట్లు గ్రౌండ్ చేయాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ నియోజకవర్గ పరిధిలో దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మంజూరైన1055 యూనిట్స్ ను గ్రౌండ్ చేయాలని దళిత బంధు సాధన కమిటీ నాయకులు పాలడుగు నాగార్జున, బకరం శ్రీనివాస్ అద్దంకి రవి లు కోరారు. ఈరోజు దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వము ద్వారా 1050 మంది దళితులను దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేసి ఉన్నారనీ బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేయడం జరిగిందనీ అన్నారు. గ్రామ కార్యదర్శులు ఎంపీడీవోల ద్వారా మున్సిపల్ వార్డు కమిషనర్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్



ద్వారా లబ్ధిదారులందరికి సమాచారం అందించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సమావేశపరిచి లబ్ధిదారులను చైతన్యపరిచి ప్రొసీడింగ్స్ ఇచ్చారనీ తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది. మాకు మంజూరైన నిధులను వెంటనే గ్రౌండ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయగలరని కోరారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు కత్తుల జగన్ కుమార్ కందుల లక్ష్మయ్య బొజ్జ వెంకన్న బడుపుల శంకర్ చింత సైదులు తలారి పరమేష్ ఆరె కంటి నరసింహ కందుల రమేష్ ఏపూరి జానయ్య పాలడుగు ఆంజనేయులు పుల్లెంల కొండల్ దాసరి జానయ్య జె అంజయ్య కత్తుల చరణ్ కందుల విజయ్ బొజ్జ సైదులు ఖతర్నాక్ రత్నగిరి శ్రీనివాస్ జై గణేష్ కత్తుల చక్రి మేడి అశోక్ పెరికె శ్రీను బొల్లు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ప్రాంత అభివృద్ధి విషయంలో అధికారులు చురుగ్గా ఉండాలి!..

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలి!!..

### జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు ,జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారి నుండి వినతులు స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా వెంటనే కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వారి దృష్టికి తీసు కెళ్లారు..సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు..సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయొద్దని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తో కలిసి వివిధ శాఖల అధికారులతో



సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు సాగునీరు, త్రాగునీరు, రోడ్ల మరమ్మత్తు లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, జిల్లా ప్రజా పరిషత్, పురపాలక సంఘం, ధాన్యం కొనుగోళ్ళు, పరిశ్రమ లు,ఎస్సీ,బీసీ వెల్ఫేర్ శాఖలపై, పౌర సరఫరాలు, తదితర శాఖలపై అధికారులతో సమీక్షించారు..వెంటనే సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రాధాన్యతా క్రమంలో వాటిని పరిష్కరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఈ సమావేశలో జనగామ ఎంపీపీ కళింగరాజు, పిఎసి మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, సి పిఓ ఇస్మాయిల్, డీఎస్ఓ రోజా రాణి, డి డబ్ల్యు జయంతి, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణ

**మిర్యాలగూడ/వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బిఎల్ఓ, ఏపిపి తదితర విషయాలపై సోమవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం మండల తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వేములపల్లి తహసీల్దార్, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ ఆర్-2) ఏర్పాటు చేసి బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ నిర్వహించారు. ప్రతి బిఎల్ఓ వారి ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండి ఫామ్ 6, 7, 8లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, జనార్ధన్, గోవర్ధన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ నిర్మల, ఆర్ఐ మహేందర్రెడ్డి, స్పందన ,ఫాతిమా, సూపర్వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.



## తెలంగాణలో పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంఛార్జుల నియామకం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంఛార్జులను కాంగ్రెస్ పార్టీ నియమించింది. వచ్చే ఏడాది మార్చిలో పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా మంత్రులు, సీనియర్ నేతలను ఇంఛార్జులుగా నియమిస్తూ మార్పులు చేసినట్లు కాంగ్రెస్ హైకమాండ్ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా సీతక్క, పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జిగా శ్రీధర్‌బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంఛార్జిగా పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా జీవన్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా పి.సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నియమించింది.మెదక్ పార్లమెంట్ ఇంఛార్జిగా దామోదర్ రాజనర్సింహ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జిగా తుమ్మల నాగేశ్వరరావు, సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాల ఇంఛార్జిగా భట్టి విక్రమార్క, చేవెళ్ల, మహబూబ్‌నగర్ స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జిగా జూపల్లి కృష్ణారావు, నల్గొండ పార్లమెంట్ ఇంఛార్జిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జిగా కొండా సురేఖ, మహబూబాబాద్, ఖమ్మం స్థానాల పార్లమెంట్ ఇంఛార్జిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది. జనవరిలో పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపింది.

## ఘనంగా కీర్తిశేషులు కురుమయ్య గారి దేవేందర్ రావు వర్ధంతి వేడుకలు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్పల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ కీర్తిశేషులు కుర్మయ్యగారి దేవేందర్ రావు 9వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాపారాయుడు నగర్ చౌరస్తా వద్దగల దేవేందర్ రావు విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన స్థానిక నాయకులు ఆనంద్ రావు, రాజశేఖర్ రావు, ప్రవీణ్ రావు, గుండాల సురేష్,వాసు,భరత్, అరుణ్ రావు, పవన్, నగేష్, కొండల్ రావు, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ సిపినీ కల్సిన భూపాలపల్లి అదనపు కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో:

భూపాల్ పల్లి నూతనముగా జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ గా నియమించబడిన ఉమా శంకర్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.

## సిపిని కల్సిన సినియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు వృద్ధుల సమస్యల పై హెల్ప్ డెస్క్ ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని వినతి



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను హనుమకొండ సినియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు సోమవారం మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల సమస్యలు, పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు పై ఫోరం సభ్యులు సిపి దృష్టి తీసుకవేళ్లారు. పోలీస్ కమిషనర్ ను కల్సిన వారిలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా. అనసూరి చంద్రమౌళి, ఇతర సభ్యులు వేల్పుల దేవచారి, రావుల కొలను రామమూర్తి, పగడాల సరళ, కంది వీర భద్రరెడ్డి వున్నారు.

# మానవత్వాన్ని చాటి నదే ఆండాళ్ తల్లి

చేర్యాల,డిసెంబర్ 18 అక్షిత ప్రతినిధి:



మానవత్వాన్ని ప్రేమ తత్వాన్ని చాటుతూ ప్రకృతి లోని ప్రతి అంశంలో పరమాత్ముడు ఉన్నాడని, అందుకే సర్వప్రాని సేవ మాధవ సేవ అని అందరిలో దైవాన్ని చూడాలని చెప్పింది ఆండాళ్ తల్లి అని చేర్యాల పట్టణంలోని వేణు గోపాలస్వామి దేవాలయం లో, ధనుర్మాసం తిరుప్పావై పండుగను భక్తుల చేత ఆరంభిస్తు ప్రధాన అర్చకులు శేషా చార్యులు, పరిచారిక స్వామీ రాజు లు అన్నారు. నెల రోజుల పాటు సంక్రాంతి వరకు జరిగే ధనుర్మాసం ఆదివారం ఉదయం మంగళ హారతులు మహిళ ల చేత ద్రవిడ ప్రబంద సేవాకాలం పా శుర పఠనం గోద అష్టోత్తరం పొంగలి నివేదన లతో అమ్మవారిని సేవించారు. ఈ నెల 23శనివారం ముక్కోటి ఉత్తర వైకుంఠ ఏకాదశి పర్వదినం అని భక్తులు స్వామిని దర్శించుకుని తరించాలని అర్చకులు తెలిపారు. ఈ ధనుర్మాస మొదటి రోజు కార్యక్రమం లో సరోజని, పద్మ, సరస్వతి, లక్ష్మి, అన్నపూర్ణ, గోపాలచార్యుల తో పాటు సుమారు 50 మంది భక్తులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఓవెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలో సూర్యాపేట రోడ్డు వైపున ఏర్పాటు చేసిన ఇండియన్ ఓవెన్ రెస్టారెంట్ ను ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.. ఆయనతో పాటు నాయకులు బండ యాదగిరిరెడ్డి, పట్టణ అధ్యక్షులు సురేష్ రెడ్డి, 3వార్డ్ కౌన్సిలర్ సుధారాణి-సుగుణాకర్ రాజు, 29కౌన్సిలర్ దయాకర్, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో బేబీ షవర్ పార్టీ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

ఖమ్మం/ అక్షిత బ్యూరో :



ఖమ్మంలోని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో టీవీ యాంకర్ శ్యామల చే బేబీ షవర్ పార్టీ సుమారు 300 మంది సంతానం పొందిన దంపతులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిలు గా క్లినికల్ ఎంబ్రీయలాజిస్ట్ డాక్టర్ రాజేష్ ఎబివి హాస్పటల్స్ డైరెక్టర్స్ డాక్టర్ ఆనంద్ డాక్టర్ భార్గవి డాక్టర్ గీత హాసంత డాక్టర్ వెంకట్ రాజేష్ పాల్గొన్నారు. మొదట హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ వీరేశ్వర్ బండ్ల కి నివాళులు అర్పించారు. నిన్న జరిగిన బేబీ షవర్ పార్టీ మరియు హ్యాపీ పేరెంట్స్ కార్యక్రమం లో సుమారుగా 300 మంది పెషేంట్స్ వచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ నీరజ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల నేతృత్వంలో జరిగింది. ఈ సంధర్బంగా డా. నీరజ మాట్లడుతూ గడిచిన ఎనిమిది సంవత్సరములో ఎన్నోవేల మంది సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యాన్ని మాతృశ్రీ ద్వారా అందిచడం జరిగిందని తెలియచేశారు. పెషేంట్లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు ఇబ్బంది పడ్డాము చాలా డబ్బు ఖర్చు అయింది. చివరి ప్రయత్నం గా మాతృశ్రీ హాస్పటల్ కి వచ్చాము డా. నీరజ ని సంప్రదించాక మాకు సంతానం అందింది అని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. హైదరాబాద్ షాద్ నగర్ లో నూతన బ్రాంచ్ ని ఓపెన్ చేశారు. ఈ హ్యాపీ పేరెంట్స్ గ్రాండ్ పార్టీ లో డి ఎం ఓ లు భార్గవి అండ్ దీప్తి హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ప్రేరణ భవిష్యత్తు మార్గదర్శక తరగతులు

ఖమ్మం/అక్షిత బ్యూరో :



షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం డివిజన్ పరిధిలోని వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్నెస్పీ కాలనీ ఖమ్మం నందు ప్రేరణ మరియు భవిష్యత్తు మార్గదర్శక తరగతులు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ హాజరయ్యారు. అతిథులుగా ఖమ్మం డివిజన్ ఎయస్ డివో ఎ.శ్రీలత ఎన్నెస్పీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.శంకర్ రావు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యసాధన కొరకు నిరంతరం శ్రమించి గొప్ప పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో అనేక సదుపాయాలు ఉచితంగా కల్పిస్తున్నామని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్స్ ని కూడా ఏర్పాటు చేశామని పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు ట్యూటర్స్ చెప్పే పాఠాలు అన్నిటిని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని పదో తరగతి లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులవుటకు విద్యార్థులు ఏర్పరచుకోవలసిన మెలకువలను తెలియజేశారు. ఎయస్ డివో శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై మరియు భవిష్యత్తు మార్గదర్శక సూత్రాలను వివరించారు. వీరితోపాటు మ్యాథమెటిక్స్ ఇంగ్లీష్ సైన్స్ హిందీ సబ్జెక్టులలో నిపుణులతో విద్యార్థులకు పాఠాలను బోధించడం జరరుగుతుందన్నారు. ఖమ్మం డివిజన్ పరిధిలోని పదో తరగతి చదువుతున్న 152 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమాధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు వార్డెన్ల అబ్దుల్ రావూఫ్ వెంకట్ రెడ్డి మురహరి ఝాన్సీరాణి విజయ విజయలక్ష్మి వినోద అబ్దుల్ సత్తార్ శ్రీధర్ అన్వార్ నాగరాజు ఓదెలు బాలకృష్ణ నాలుగో తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప ఆశయాలు ఎంచుకుని లక్ష్య సాధనలో యువత కృషి జరగాలి..కార్పొరేటర్ సురేష్ జోషి





వరంగల్, అక్షిత బ్యూరో :

యూత్ ఆన్ యూనిటీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అవిర్భావం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి ప్రారంభించి విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. యూత్ ఆన్ యూనిటీ వెల్ఫేర్ సొసైటీ వారు డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి జన్మదిన సందర్భంగా స్థానిక క్రిస్టియన్ స్థాయి లో నిర్వహించినటువంటి ఈ పోటీలలో విజయం సాధించిన ఏనుమాముల జట్టుకు మొదటి బహుమతిని,రెండవ బహుమతి దేశయిపెట్,అలాగే రెండు రన్నర్ అప్ లు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ జోషి మాట్లాడుతూ యూత్ ఆన్ యూనిటీ సంస్థను స్థాపించి యువతలో మంచి నడవడికను తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు ఇతోదీకంగా నిర్వహించాలని భవిష్యత్తులో సంస్థ నిర్వహించబోయే కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తాననీ తన జన్మదినం సందర్భంగా నిర్వహించినటువంటి ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి తను అభినందనలు తెలియజేస్తున్నానని ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన వ్యవస్థాపకులు జన్ను మధుకర్ కు మంద సురేష్, ఉదయ్ ,కేశపాక అశ్విన్ సునీల్ టైసన్ వినయ్ ప్రణయ్ తదితరులను అభినందించినారు ఈ కార్యక్రమంలో స్థానికులు ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాలడుగుల సురేందర్ సేవా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్ జన్ను సుగుణాకర్ దౌడు విజయరావు జన్ను దయాకర్ స్థానిక పెద్దలు మహిళలు పాల్గొని సురేష్ జోషి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు వృద్ధులకు మహిళలకు పండ్లు అల్పాహారం అందజేసినారు.

# మంత్రి సురేఖకు అభినందనలు తెలిపిన సయ్యద్ వసీం



వరంగల్ , అక్షిత బ్యూరో:

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు స్వీకరించిన మంత్రివర్యులు కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన 22 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కొండా యువసేన జిల్లా అధ్యక్షుడు సయ్యద్ వస్సిం. మిత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య





జనగామ, అక్షిత ప్రతినిధి:

సోమవారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని మూడు నియోజకవర్గాల క్రైస్తవ ప్రతినిధులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సంబంధిత అధికారులతో పండుగ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి వారి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గౌరవప్రదంగా పండుగలు జరుపుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ చర్యలు తీసుకుంటుందన్నారు , డిసెంబర్ 25, న క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రైస్తవులకు (గిఫ్ట్ ప్యాక్) బట్టల పంపిణీ, క్రైస్తవ విందు భోజనాలు సంబంధిత క్రైస్తవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ప్రార్థన మందిరాలు అలంకరణ, ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు,ప్రతి నియోజకవర్గానికి వెయ్యి గిఫ్ట్ ప్యాక్లు, క్రిస్మస్ విందుల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేసి నియోజకవర్గ, మండల స్థాయిలలో ప్రత్యేక అధికారులు నియమించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఘనంగా పండుగ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్,జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు మురలీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, మూడు నియోజకవర్గాల క్రైస్తవ ప్రతినిధులు,రాజ్ కుమార్, థామస్ ఇవి, మారెపాక బాలస్వామి, తాసిహల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో పాడి గేదె మృతి

అక్షిత న్యూస్ మాడుగులపల్లి :



కరెంటు షాక్ తో పాడి గేదే మృతి చెందిన గోపాలపురం గ్రామపంచాయతీ ఆమ్లెట్ విలేజ్ బోడోను బాయ్ పల్లెలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే నల్లబోతు లింగమ్మ రోజు మాదిరిగా గేదెను మేపుకుంటూ వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సమయంలో రోడ్డు వెంబటి ఉన్నటువంటి స్తంభానికి ట్రాన్స్ఫార్మర్ బిగించి ఉండడంతో ఆ యొక్క స్తంభానికి కరెంటు ఎర్తు రావడంతో అటు నుంచి వస్తున్నటువంటి గేదె స్తంభానికి తగలడంతో గేదెకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది గేదె విలువ 80 వేల రూపాయలు ఉంటుందని బాధితురాలు లింగమ్మ తెలిపారు.

# శ్రీ రామ జన్మభూమి ప్రాణప్రతిష్ట చేసిన అక్షింతలు 50 క్వింటాళ్ల వితరణ



వరంగల్,అక్షిత బ్యూరో :

శ్రీరామ జన్మభూమి అయోధ్య శ్రీరాంలీల మందిరంలో ప్రాణ ప్రతిష్ట చేసిన శ్రీరాముని 50క్వింటాళ్ల పూజిత అక్షింతల కలశ వితరణ .4లాక్షల మంది అయోధ్య కోసం ప్రాణ దానం చేశారు. వరంగల్ మహా నగరానికి 50 క్వింటాళ్ల అక్షింతలుప్రతీ ఇంటికీ అక్షింతలు శ్రీరాముని పటము, కలశము వితరణ చేస్తం. ప్రతీ ఇంటిలో 5దీపాలు వెలిగించాలని సూచనప్రతీ హిందువు దీనిని పాటించాలని కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# భీతిగొలిపే తీర్పు !




**రాష్ట్రపతి పాలన హయాంలో, రాష్ట్ర వ్యవహారాలపై శాసనాలు చేయాల్సింది పార్లమెంట్. అందువల్ల, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే బిల్లుపై పార్లమెంట్ చర్చించి, ఆమోదించింది. ఇది, రాజ్యాంగంలోని 3వ అధికరణను బాహాటంగా ఉల్లంఘించడమే. రాష్ట్ర శాసనసభ అభిప్రాయానికి పార్లమెంట్ కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్ర శాసనసభను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. పైగా, 3వ అధికరణ కింద, ఒక రాష్ట్రం ఉనికిలో లేకపోయినా చట్టం చేయవచ్చు అనే అంశాన్ని కోర్టు పరిష్కరించలేదన్నది ఇక్కడ ఒక మౌలిక అంశంగా ఉన్నది. లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం చెల్లుబాటు అవుతుందని కోర్టు సమర్ధించడం భవిష్యత్తులో ఇలాంటి ప్రక్రియలకు మార్గం సుగమం చేస్తుంది.**

రాజ్యాంగంలోని 370వ అధికరణ రద్దు, జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ఉన్న రక్షణలు తొలగించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా చీల్చడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, కార్యనిర్వాహక వ్యవస్థ అధికార దుర్వినియోగానికి రాజ్యాంగ న్యాయస్థానం ఎలా తలొగ్గిందో తెలియజేసే ఓ భయానకమైన తార్కాణంగా నిలిచిపోతుంది. ఈ ఘటన జరిగిన నాలుగేళ్ళకు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఒకే రోజున ఒకదాని తరువాత ఒకటి వరుసగా ఇచ్చిన మూడు తీర్పులు దీర్ఘకాలికంగా తీవ్ర పర్యవసానాలు కలుగజేసేవిగా వున్నాయి. పైగా, రాష్ట్రాల హక్కులు, సమాఖ్యవాద మూలాలపై దాడి చేసేవిగా ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రాష్ట్రపతి పాలనలో ఉన్నప్పుడు 370వ అధికరణను రద్దు చేస్తూ జారీ అయిన రాష్ట్రపతి ఉత్తర్వుల చెల్లుబాటును సమర్ధించడం ద్వారా, జమ్మూ కాశ్మీర్ భారత యూనియన్‌లోకి విలీనమైనప్పుడు ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, వారికి తాజాగా తలపెట్టిన ద్రోహానికి సుప్రీం ఆమోదం తెలిపినట్లయింది. 370వ అధికరణను తాత్కాలిక మైనదని, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి అంతర్గత సార్వభౌమత్వం లేదని చెప్పడం ద్వారా అది ఈ పని చేసింది, అసలు జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఎందుకు ఇచ్చారనే ప్రశ్నను సర్వోన్నత న్యాయస్థానం దాటవేసింది. పైగా అటువంటి హోదా లేదా ప్రతిపత్తి తాత్కాలికం కాదని, కాశ్మీర్ ప్రజలకు రాజ్యాంగబద్ధమైన అధికారిక సంస్థలు ఇచ్చిన పవిత్రమైన హామీలో భాగమేనన్న అంశాన్ని కోర్టు విస్మరించడం విస్తుగొలుపుతోంది. జమ్మూ కాశ్మీర్ ప్రజా ప్రతినిధుల సమ్మతితోనే ఈ ప్రత్యేకహోదా అనేది జమ్మూ కాశ్మీర్ ప్రజా ప్రతినిధులతో చర్చించి అందరి సమ్మతితో రూపుదిద్దుకున్నదే ఈ ఆర్టికల్ 370. ఇది జమ్మూకాశ్మీర్ ప్రత్యేక స్వయం ప్రతిపత్తికి రాజ్యాంగపరమైన హామీని ఇస్తున్నది. ఆర్టికల్ 370 అనేది జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించేందుకు ఉద్దేశించినదనే అంశాన్ని పట్టించుకోకుండా, కేంద్రానికి, జమ్మూ కాశ్మీర్‌కు మధ్య రాజ్యాంగ సమగ్రతను పెంపొందించేందుకు ఉద్దేశించబడిందంటూ త్రిసభ్య ధర్మాసనం తరపున ప్రధాన న్యాయమూర్తి తీర్పు వెలువరించడం చాలా విడ్డూరంగా ఉంది. 370(1) కింద అధికారాన్ని రాష్ట్రపతి వినియోగించుకోవడమంటే రాజ్యాంగ సమగ్రత ప్రక్రియ సవ్యంగా సాగుతుండడంగా ధర్మాసనం పేర్కొనడం మరీ అతిశయంగా ఉంది. 370వ అధికరణ చరిత్రలోకి ఒక్కసారి తొంగి చూస్తే ఆర్టికల్ 370ని నీరుగార్చేందుకు పదే పదే యత్నాలు జరిగాయి. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వ నిరాకరించడం, రాష్ట్రాల అధికారాలను అంతకంతకూ హరించుకుంటూ పోతున్నది. రాష్ట్రపతి పాలన కింద కేంద్రం స్వయంగా నియమించిన గవర్నర్ ద్వారా వివిధ సందర్భాల్లో అది ఈ తంతును నిరాఘాటంగా సాగించింది. ఈ తీర్పులోని మరీ దారుణమైన తర్కం ఏమిటంటే '370(3) అధికరణ కింద రాష్ట్రపతి జారీ చేసిన డిక్లరేషన్ సమగ్రత క్రమానికి పతాక సన్నివేశం'గా పేర్కొనడం. పైగా అది సరైన అధికార వినియోగం అని చెప్పడం. నిపుణులైన న్యాయమూర్తులు చేసిన ఈ వాదన 371వ అధికరణలో కొన్ని ఈశాన్య రాష్ట్రాలకు, ఇతర రాష్ట్రాలకు కల్పించిన ప్రత్యేక హక్కులు లేదా అంశాలు కూడా జమ్మూ కాశ్మీర్‌కు వర్తించవని చెప్పడమే. జమ్మూ కాశ్మీర్‌కు ప్రజాసా వ్యామ్యాన్ని, స్వయంప్రతిపత్తిని దశాబ్దాలుగా నిరాకరించడానికి ఇంతకన్నా మెరుగైన సమర్ధన మరొకటి లేదేమో! జమ్మూ కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీని శాసనసభగా పునర్ నిర్వచించడానికి 367వ అధికరణ సవరణను అధికారానికి లోబడనిదిగా కోర్టు పేర్కొన్నప్పటికీ, ఇది 370వ అధికరణను రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన నోటిఫికేషన్ చెల్లుబాటును ప్రభావితం చేయదని తీర్పు మరలా పేర్కొంది. ఈ తీర్పులోని మరో ప్రమాదకరమైన అంశమేమంటే, మోడీ ప్రభుత్వ నిరంకుశ, ఏకపక్ష చర్యలను సమర్ధించడమే. సమాఖ్యవాదం తాలూకు పరిమితమైన అంశాలను, రాజ్యాంగంలో పేర్కొన్న రాష్ట్రాల హక్కులను హరించివేసేందుకు మోడీ చర్యలు ఉద్దేశించబడ్డాయి. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయడానికి దారి తీసిన, 2019లో పార్లమెంట్ ఆమోదించిన జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం చెల్లుబాటుపై అభిప్రాయం చెప్పడానికి సుప్రీం కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగంలోని 3వ అధికరణ చెల్లుబాటయ్యే రీతిలోనే ఉపయోగించారా లేదా, ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంత హోదాకు తగ్గించడానికి ఈ అధికరణను ఉపయోగించవచ్చా లేదా అన్నది ఇక్కడ విచారించాల్సిన అంశంగా వుంది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరించబడుతుందనే సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చినందున, ఈ విషయాన్ని విచారించాలనుకోవడం లేదంటూ కోర్టు పేర్కొనడం న్యాయపరమైన బాధ్యతలను దారుణంగా ఉల్లంఘించడమే. కేంద్రం ఇచ్చిన ఈ హామీ కేవలం హామీగానే వుంది తప్ప దీనికి నిర్దిష్టమైన కాల పరిమితి అంటూ ఏమీ లేదు. అదే సమయంలో, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంత ఏర్పాటు సమర్ధనీయమే అంటూ కోర్టు రూలింగ్ ఇచ్చింది. పైగా 2024 సెప్టెంబరు కల్లా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అంతేకానీ ఆ లోగా రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని నిర్దిష్టంగా పేర్కొనలేదు.

# వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గుర్తు తెలియని వాహనం సోమవారం ఆటోను ఢీ కొట్టడంతో ఒకరు మరణించగా ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. మిర్యాలగూడ పట్టణం షాబునగర్ కు చెందిన చిట్టిప్రోలు వినయ్ (21) ఆటో డ్రైవర్ శివ, మిర్యాలగూడ నుండి హాలియా వైపు ఆటోలో వెళుతుండగా మార్గమధ్యంలో నాగార్జున సాగర్- మిర్యాలగూడ హై వే తుంగపాడు దాటిన తర్వాత కల్వర్టు దగ్గర ఒక గుర్తు తెలియని వాహనము ఆటోనీ కొట్టడం వలన వినయ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించారు. డ్రైవర్ శివకు గాయాలైనాయి. వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రూరల్ ఎస్ఐ నర్సింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇళ్ల స్థలాలిచ్చేందుకు ప్రభుత్వం సానుకూలం

## నిమ్మరాజు కు కమిషనర్ హామీ





**విజయవాడ డిసెంబర్ 18:**

జర్నలిస్టులకు స్థలాలువిచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని ప్రస్తుతం అక్రిడేషన్ కలిగిన వారందరూ ఇళ్ల స్థలాల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని రాష్ట్ర సమాచార కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో సానుభూతి ఉందని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ తెలిపారు. ప్రతి ఒక్క అక్రిడిటేటెడ్ జర్నలిస్టుకు సొంత స్థలం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అయితే నిబంధనల మేరకు ప్రస్తుతం అక్రిడిటేషన్ కలిగిన వారందరూ ఇళ్ల స్థలాకై దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆంధ్రభూమి దినపత్రిక సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా మూసివేయ బడిన నేపథ్యంలో ఆ పత్రికలో పనిచేసిన జర్నలిస్టులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఆంధ్ర భూమిలో 30 ఏళ్ల పాటు బ్యూరో చీఫ్ గా పనిచేసిన సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు సోమవారం కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డిని సోమవారం కలిసి ఓ వినతిపత్రం సమర్పించారు. నిమ్మరాజు చలపతిరావు నేతృత్వంలో ఓ జర్నలిస్టు బృందం కలిసి ఓ వినతిపత్రం కూడా సమర్పించారు. ఆంధ్రభూమిలో రెండు దశాబ్దాలుగా పనిచేసి గతంలో అక్రిడేషన్ కలిగిన వారు కూడా వారి అనుభవం నిర్ధారించే ధృవపత్రంతో ఇంటి స్థలానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని నిమ్మరాజు కమిషనర్ ను ఈ సందర్భంగా కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు.. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ 58 సంవత్సరాలు దాటిన వారందరూ వెటరన్ జర్నలిస్టులుగా దరఖాస్తు చేసుకుని అక్రిడేషన్ పొందవచ్చని లేదా ఫ్రీ లాన్స్ జర్నలిస్టుగా కూడా పొందవచ్చని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఇంటి స్థలం విషయంలో కొందరు పనిగట్టుకుని వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని అది సరికాదని అన్నారు. ప్రభుత్వం మాత్రం జర్నలిస్టు అక్రిడిటేషన్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చేందుకు సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కమిషనర్ ను కలిసిన ప్రతినిధి బృందంలో సీనియర్ జర్నలిస్టు బొంత విలియం పాల్ బాణావతి పరశ్యాం తదితరులున్నారు.

# నాంపల్లి కేజీబీవీ పాఠశాలలో అకస్మిక తనిఖీలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని కేజీబీవీ పాఠశాల నందు ఫ్యానెల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు,టీం మెంబెర్స్ తో ఉన్నతాధికారుల ఆదేశానుసారం కేజీబీవీలో సమగ్ర పరిశీలన బృందం తనిఖీలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో భోజనం, పరిశుభ్రత నిర్వహణ, తరగతి బోధన పాఠశాల నిర్వహణ విద్యార్థుల ప్రతిస్పందన పాఠశాల రికార్డుల నమోదు విద్యార్థుల పరీక్షల యొక్క గ్రేడ్స్ ల నమోదు పరీక్షల పర్యవేక్షణ తదితర అంశాలను టీం సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులను అధ్యాపక ఉపాధ్యాయ బృందాన్ని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ టీం సభ్యులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సంజీవరావు, కేజీబీవీ ప్రత్యేక అధికారి డి విజయశ్రీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజి మోటార్‌కు ఎన్ఇసిఎ అవార్డ్



**న్యూఢిల్లీ :**

ఎంజి మోటార్ ఇండియాకు నేషనల్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ (ఎన్ఇసిఎ) 2023 లభించింది. వాహన పరిశ్రమలో ఇంధన సామర్థ్యం వినిమయంలో మెరుగైన ప్రగతిని కనబర్చినందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అవార్డును పొందినట్లు తెలిపింది. విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ అవార్డును ఎంజి మోటార్ ఇండియా తరుపున ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బిజూ బాలేంద్రన్‌కు ఇంధన శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ అందజేశారు. తమ ఉత్పత్తులపై కార్బన్‌డైఆక్సైడ్ ఉద్గారాలను 36 శాతం మేర తగ్గించేలా తమ బ్రాండ్ కృషి చేసిందని ఆ సంస్థ పేర్కొంది.

# పలు ఆపిల్ ఉత్పత్తులతో రిస్క్

**న్యూఢిల్లీ :**

కొన్ని ఆపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలున్నాయని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ అయినా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఐఫోన్, యాపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఐపాడ్, ఆపిల్ టివి ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్‌లో ఈ భద్రతా పరమైన లోపాలను గుర్తించినట్లు పేర్కొంది. దీంతో వినియోగదారుల సమాచారాన్ని హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉందని తెలిపింది. వినియోగదారులు వెంటనే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఒఎస్, ఐప్యాడ్ ఓఎస్ 17.2 కంటే ముందు వెర్షన్లు, ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ ఒఎస్ సొనోమా 14.2, వెంట్యురా 13.6.3, మానిటరీ 12.7.2, ఆపిల్ టివి ఒఎస్ 17.2, యాపిల్ వాచ్ ఒఎస్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో లోపాలున్నాయని పేర్కొంది.



# దూసుకెళ్తున్న పిఎస్‌యుల షేర్లు

## దిగ్గజ కార్పొరేట్ల కంటే మెరుగు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థల షేర్లు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్లు రికార్డ్ గరిష్టాలను చేరగా.. ఆ క్రమంలోనే పిఎస్‌యుల స్టాక్స్‌కు డిమాండ్ నెలకొంది. డిసెంబర్ 15 నాటికి సెన్సెక్స్ 71,000 పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. మార్కెట్ల ర్యాలీలో టాటా, అంబానీ, ఆదానీ కంపెనీల కంటే ప్రభుత్వ రంగ సంస్థలు ప్రధాన పాత్ర పోశించడం విశేషం. ముఖ్యంగా సెన్సెక్స్ 60వేల పాయింట్ల నుంచి 70వేల పాయింట్లకు మధ్యన ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ప్రభుత్వ రంగ సంస్థల మార్కెట్ విలువ రెట్టింపు అయ్యింది. ఈ మధ్యకాలంలో పిఎస్‌యుల మార్కెట్ విలువ రెట్టింపై డిసెంబర్ 14 నాటికి రూ.46.4 లక్షల కోట్లకు చేరింది. వీటి విలువ 129 శాతం ఎగిసింది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల విలువ 46.9 శాతం పెరిగి రూ.14.37 లక్షల కోట్లను చేరింది ముకేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ సంపద 10.3 శాతం పెరిగి రూ.18.61 లక్షల కోట్లుగా నమోదయ్యింది. టాటా గ్రూప్ సంస్థలు విలువ 33.7 శాతం వృద్ధితో రూ.27.40 లక్షల కోట్లకు ఎగబాకింది. వీటిలో అన్నింటికంటే అధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ విలువ విలువ రూ.5.78 లక్షల కోట్లకు చేరుకుంది. తర్వాత స్థానంలో రూ.5.5 లక్షల కోట్లతో ఎల్‌ఐసి నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఒఎన్‌జిసి, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్‌గ్రిడ్ సంస్థలున్నాయి. గడిచిన ఒక్క నెలలోనే ఎల్‌ఐసి షేర్ 30 శాతం పెరిగి రూ.800 చేరువలో నమోదయ్యింది. ఈ ఏడాదిలో ఇదే గరిష్ట స్థాయి కావడం విశేషం. శుక్రవారం సెషన్‌లో బిఎస్‌ఇ సెన్సెక్స్ 969.55 పాయింట్లు లేదా 1.37 శాతం పెరిగి 71,484కు చేరింది. ఐటి, పిఎస్‌యు స్టాక్స్ ప్రధాన మద్దతును అందించాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 274 పాయింట్లు లాభపడి 21,457 గరిష్ట స్థాయి వద్ద ముగిసింది.



# వేతనాల పెంపులో స్తబ్దత..!

## హెచ్చు ద్రవ్యోల్బణం.. పెరుగుతోన్న అప్పుల భారం పడిపోతున్న పొదుపు ఆందోళనలో ఉద్యోగ, కార్మికులు




**న్యూఢిల్లీ :**

వేతనాల్లో పెద్ద పెంపు లేకపోవడంతో అధిక ధరలతో ప్రజల బ్రతుకుదెరువు భారం అవుతోంది. హెచ్చు ద్రవ్యోల్బణంతో పొదుపు పడిపోవడంతో భవిష్యత్తుపై ఉద్యోగ, కార్మికుల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి. ఎకనామిక్స్ టైమ్స్ కథనం ప్రకారం.. రెండు విభిన్న పరిశ్రమలకు చెందిన స్నేహ, సురభిలు ఒకే రకమైన అధిక ధరల సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకరేమో తయారీ రంగంలో పనిచేస్తుండగా, మరోకరేమో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. ఒకరేమో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో రుణాలు తీసుకుంటున్నారు. మరొకరేమో విచక్షణారహితంగా చేస్తున్న ఖర్చు కారణంగా అప్పుల పాలవుతున్నారు. 36 ఏళ్ల స్నేహ ఆటోమేషన్ సంస్థలో మార్కెటింగ్ డివిజన్‌లో పనిచేస్తున్నారు. 2022 ఆగస్టులో ముంబయి నుండి పూణేకు వచ్చారు. పెద్ద ఫ్లాట్‌లో జీవించాలన్నది ఆమె కల అయినప్పటికీ.. అద్దె విషయమై ఎక్కువ ఖర్చు పెట్టడానికి ఇష్టపడడం లేదు. స్నేహ ఇంటి నుండే పనిచేస్తున్నారు. ముంబయిలో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మరింత ఎక్కువగా ఆదా చేయాలని ఆమె భావిస్తున్నారు. అయితే.. తన ఖర్చులు పెరుగుతునే ఉన్నాయి. ఆమె ఆదాయం అలాగే ఎదుగుదల లేకుండా స్తంభించిపోయింది. "ఆహారం నుండి రోజువారీ సరుకుల వరకు ప్రతీదీ భారం అవుతోంది. జనవరిలో 9శాతం వేతను పెంపును మా కంపెనీ ప్రకటించింది. ఇది ఆరు నెలల తర్వాత అమల్లోకి వచ్చినప్పటికీ.. పెరుగుతున్న ధరలకు సద్దుబాటు చేస్తే.. ఆ వేతన పెంపు అనేది ఎలాంటి తేడా లేకుండా పోయింది." అని స్నేహ పేర్కొన్నారు. రిటైల్ రుణాల ప్రమాద ఘంటికలుగడిచిన 202223 ఆర్థిక సంవత్సరంలో దేశంలో కుటుంబాల నికర ఆర్థిక పొదుపు మొత్తాలు గత ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 5.1శాతానికి పడిపోయింది. మరోవైపు రిటైల్ రుణాలు చాలా తీవ్రంగా పెరిగాయి. బ్యాంకుల, ఎన్‌బిఎఫ్‌సిల రిటైల్ రుణాలు గత ఆరేళ్ళలో దాదాపు మూడు రెట్లు ఎగిసి 2023 మార్చి చివరి నాటికి రూ.51.7లక్షల కోట్లకు చేరాయి. ఇది మొత్తం బ్యాంకు రుణాల్లో 30శాతంగా ఉండటం ఆందోళనకర అంశం. 2018 నుంచి 73% పెరిగిన వ్యయాలు20182023 మధ్య నిఫ్టీ 500 కంపెనీలు ప్రకటించిన వేతన పెంపునకు.. ఎగిసిన ద్రవ్యోల్బణానికి సంబంధం లేకుండా ఉంది. ముఖ్యంగా తయారీ రంగంలోని కంపెనీల్లో వేతన వ్యయాలు తగ్గాయి. కాగా.. ఐటి కంపెనీల్లో మాత్రం కొంత మెరుగ్గా ఉన్నాయి. 2018 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు ద్రవ్యోల్బణం 3.6శాతం నుండి 6.7శాతానికి పెరిగి.. దాదాపు రెట్టింపు అయ్యింది. అదే సమయంలో నిఫ్టీలోని 500 కంపెనీల ఉద్యోగుల వ్యయాలు మాత్రం 73శాతం పెరిగాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆయా కుటుంబాలకు మంచిది కాదు. మరోవైపు అమెరికా గణంకాలను పరిశీలిస్తే ఆ దేశంలో ద్రవ్యోల్బణం 3.2 శాతం పెరిగితే.. వేతనాల్లో 5.2 శాతం పెరుగుదల ఉంది. నువామా వెల్త్ ప్రకారం.. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన సెప్టెంబరు త్రైమాసికంలో బిఎస్ఇ 500 కంపెనీల వేతన వ్యయాలు 11 శాతం మందగించాయి. ఇది దశాబ్ద కాలంలోనే చాలా కనిష్టస్థాయి. 80 శాతం కొనుగోళ్లు ఇఎంఐల్లోనే.."నా కంపెనీ జనవరిలో 9% పెంపును ప్రకటించింది కానీ జీతంలో అసలు పెరుగుదల ఆరు నెలల తర్వాత వచ్చింది. వాస్తవ ధరల పెంపునకు ఇది ఎటూ సరిపోదు." అని సురభి పేర్కొన్నారు. ప్రయివేటు రంగ సంస్థలు వేతనాల్లో ఒక్క అంకె శాతం పెంపును ప్రకటిస్తున్నాయి. ఇది వినిమయాన్ని దెబ్బతీస్తుంది. 2022 ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఏకంగా 7.8 శాతం ఎగిసింది. ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. గడిచిన నవంబర్‌లో గృహెూపకరణాల కొనుగోళ్లలో 80 శాతం కూడా నెలవారి వాయిదా (ఇఎంఐ) పద్దతుల్లోనే జరిగాయి. అవసరాలను తీర్చుకోవడానికి మరో అప్షన్ లేక గడిచిన రెండేళ్లుగా తన క్రెడిట్ కార్డుపై కొనుగోళ్లు పెరిగాయని.. వాటిని వాయిదా పద్దతుల్లోకి మార్చుకుంటున్నానని స్నేహ పేర్కొన్నారు. ఇటీవల రూ.50వేల లోపు రుణాల జారీని నిలిపివేస్తూ ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తక్కువ స్థాయి రుణాల కోసం ఆశ్రయిస్తున్న వారూ తిరిగి చెల్లించే పరిస్థితి లేదని తెలుస్తోంది. అప్పులు, హెచ్చు ధరలు ప్రజల పొదుపు, కొనుగోలు శక్తిని హరించివేయడంతో ఆ ప్రభావం వినిమయాన్ని దెబ్బతీస్తుంది.. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలహీనపడుతుందనేది సుస్పష్టం.

# మెదడు చదువు నేర్చుకుంటుందా..!

మనం అసలు ఎలా చదవ గలుగుతున్నాం.. చదివిన దానిని ఎలా అర్థం చేసుకుంటున్నాం.. అందుకు మెదడు పాత్ర ఎంత.. అనే విషయాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. ముందుగా కళ్ళతో అక్షరాలను గుర్తించడం, నోటితో పలికే విధానంతో ప్రారంభమవుతుంది చదవటమనే ప్రక్రియ. ఆ రెండు నైపుణ్యాలు క్రమేపీ పదాలను ఏర్పరుస్తాయి. అవి తర్వాత కూడా గుర్తుండిపోతాయి. ఇవన్నీ మెదడులోని (విడబ్ల్యుఎఫ్ఎ.. విజువల్ వర్డ్ ఫారమ్ ఏరియా) దృశ్య రూప ప్రాంతం ద్వారా జరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆ ప్రాంతం అభివృద్ధి చెందేకొద్దీ పురోగతి ఉంటుందని పరిశోధనలో తేలింది. చదవటంలో, ఈ దృశ్య పద రూప ప్రాంతం పాత్ర ఏమిటంటే.. మెదడులోని ఎడమ అర్ధగోళపు వెంట్రల్ ఆక్సిపిటో-టెంపోరల్ కార్టెక్స్ ) దృశ్యరూప ప్రాంతాన్ని చేరుతుంది. అది చదవడానికి సహకరిస్తుంది.

న్యూరోసైంటిఫిక్ పరిశోధనల్లో ని మెదడు పుటేటివ్ లెటర్‌బాక్స్ అన్నారు. ఇది చూసిన అక్షరాలను గుర్తిస్తుంది. (కొన్ని భాషలకు లిపి లేదు). ఈ భాషను వ్యక్తపరచడం అనేది ఒక్క మానవుడిలోనే ఉంది. అది మనిషి శాస్త్రీయ నామమైన హెూమోసెపియన్స్ మెదడు కణాల్లో జన్యుపరమైన ప్రత్యేకత అని పింకర్ అనే శాస్త్రవేత్త గుర్తించారు.దాదాపు 1,50,000 సంవత్సరాల క్రితం తూర్పు ఆఫ్రికాలో నివసించిన హ్యూమనాయిడ్ల సమూహంలో ఈ జన్యుపర లక్షణాలు బయటపడ్డాయి. వారే తర్వాత ప్రపంచం అంతటా వ్యాపించారు. చదవడం, నేర్చుకోవడం, వ్యక్తీకరించడం.. ప్రక్రియలను మొదట ఫ్రెంచ్ కాగ్నిటివ్ న్యూరో-సైంటిస్ట్ అయిన స్టానిస్లాస్ దేహైన్ ఈ ప్రక్రియలను న్యూరోనల్ రీసైక్లింగ్ అని పేర్కొన్నారు. పుట్టుకతోనే చదవడానికి అవసరమైన న్యూరో-సర్క్యూట్‌లు అభివృద్ధి చెంది ఉండవు. క్రమంగా మెదడు నిర్మాణం మారుతూ వస్తుంది. మనిషి మాట ద్వారా తన భావ వ్యక్తీకరణ చేయలేని సమయంలో ఈ నైపుణ్యం సైగలు, మరికొన్ని ప్రత్యేక లక్షణాల ద్వారా వ్యక్తమయ్యేది. ప్రారంభ కిండర్ గార్టెన్ లేదా ప్రీస్కూల్ స్థాయి నుంచే, పిల్లవాడు తప్పనిసరిగా పలకడం (ఫోనోలాజికల్ ప్రాసెసింగ్) నేర్చుకోవాలి. అక్షరాలను, పదాలను ఉచ్ఛరించడం.. వాక్యాలను, పేరాగ్రాఫ్‌లను చదవ డం.. అర్థం చేసుకోవడం.. అవసరమైన పదజాలాన్ని అభివృద్ధి చేయడం.. సరైన వేగంతో సరళంగా చదవటం ద్వారా విషయ పరిజ్ఞాన సామర్థ్యాన్ని కలిగి ఉండటం సాధ్యమవుతుంది. పఠనం, గ్రహణశక్తి, ఇతర ప్రక్రియల్లో మెదడులోని టెంపోరల్ లోబ్స్ ఉన్నాయి. ఇది శబ్ద వ్యక్తీకరణ, అవగాహన, డీకోడింగ్, వివక్ష ధ్వనులకు బాధ్యత వహిస్తుంది. ప్రసంగం, భాష గ్రహణశక్తిని నియంత్రించే ఫ్రంటల్ లోబ్‌లోని బ్రోకా ప్రాంతం కోణీయ, సుప్రమార్జినల్ గైరస్ మెదడులోని వివిధ భాగాలను కలుపుతాయి. అప్పుడే అక్షరాలను కలిపి, పదాలను రూపొందించవచ్చు.మెదడు ఎడమ అర్ధగోళం కష్టతరమైన వాటిని నేర్చుకునే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది మొదట అక్షరం ఆకారాన్ని గుర్తించే ఆక్సిపిటల్ లోబ్‌లో ప్రారంభమై, నెమ్మదిగా చదివే ప్రక్రియను అందుకుంటుంది. ఒక అక్షరాన్ని గుర్తించి, దానిని పలికే మధ్య సమయంలో నాడీ కణాల్లో అనేక మార్పులు సంభవిస్తాయి. దృశ్యరూపం కచ్చితత్వాన్ని సంతరించుకుని, అక్షరాన్ని గుర్తించే వీలు కలుగుతుంది. ఆ దృశ్యం మెదడులో ఒక ప్రత్యేక ప్రాంతంలో కణాలకు చేరి, అక్కడ నిక్షిప్తమవుతుంది. అంటే అలా గుర్తుండిపోతుంది. ఆ పాయిం ట్ నుండి, ఇన్‌పుట్ కనీసం రెండు న్యూరాన్‌ల నెట్‌వర్క్‌లకు ప్రయాణి స్తుంది. ఒకటి ఆ పదానికి అర్థాన్ని గుర్తిస్తే, మరొకటి పదం ఉచ్ఛారణ ఏమిటి అనేది తెలుపుతుంది. పఠనం అంటే.. అక్షరాలను గుర్తించడం, పదాలుగా కలపడం, పలికే శబ్దం, అర్థం అనుసంధానించబడటం. చదవడం దృశ్య ప్రక్రియ మాత్రమే కాదు.. శ్రవణ ప్రక్రియ కూడా అంటున్నారు పరిశోధకులు.ఒక భాష తెలిసిన వ్యక్తి, కొత్త భాషను చదవటానికి మెదడు కణాలు యాక్టివేట్ కావట. ఆ భాష కూడా నేర్చుకుంటే అప్పుడు మాత్రమే దానిని గుర్తించే వీలుంటుంది అంటారు ఫ్రెంచి న్యూరాలజిస్టు స్టానిస్టాస్ డెహెనే. వీరి పరిశోధనల్లో రేఖాచిత్రం ద్వారా విషయాలను తెలియజేశారు. చదివే ప్రక్రియలో పాల్గొనే కొన్ని కణాలు పిల్లల మెదడులో కనిపించాయి. వాటి ద్వారా ఇంకా చదవడం ఎలాగో తెలియదు. చదవడం అనేది నోటితో పలికే ప్రక్రియ. భాష, దృశ్యం ప్రాసెస్‌కు బాధ్యత వహించే మెదడు ప్రాంతాల మధ్య ద్వి దిశాత్మక ఇంటర్‌ఫేస్‌లను ఏర్పాటు చేశారు.నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రొసీడింగ్స్‌లో, స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలోని న్యూరో సైంటిస్టులు చిన్నపిల్లల్లో పఠన సామర్థ్యం మెదడులోని తెల్ల పదార్థ భాగాల పెరుగుదలకు సంబంధించినదని నివేదించారు. ప్రత్యేకంగా, మెదడు భాషా కేంద్రాలను కలిపే ఆర్క్యుయేట్ న్యూక్లియస్, అంతర్గత రేఖాంశ.మనిషి అనేక భాషలు మాట్లాడగలడు. చదవగలడు.. రాయగలడు.. %ఎఔఫీూ% సహాయంతో వాటిని గ్రహించగలడు. ప్రారంభ శిక్షణ, మంచి పోషకాహారం.. పిల్లలు చదవడంలోను, జీవితంలోని ఇతర రంగాలలో రాణించడానికి సహాయపడుతుంది. డైస్లెక్సియా, అఫాసియా చదవడం, గ్రహించడం ప్రక్రియలను ప్రభావితం చేస్తాయి. బహు భాషలున్నవారు ప్రతి భాషా విభిన్నంగా నేర్చుకుంటారని, తద్వారా విభిన్న ఆలోచనలకు నెలవు అవుతుందని అధ్యనాల వివరణ.



# జలదిగ్బంధంలో క్వీన్స్‌లాండ్.. నీటమునిగిన విమానాశ్రయం !



**ఆస్ట్రేలియా :**

జాస్పర్ తుపాను కారణంగా ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్‌లాండ్ జలదిగ్బంధమయ్యింది. రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. పోర్ట్ డగ్లస్‌కు ఉత్తరాన ఉన్న వుజాల్‌వుజాల్ నగరం పూర్తిగా నీటిలో చిక్కుకుపోయింది. దీనికి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ వరదలకు ఎంత లేదన్నా బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు భావిస్తున్నారు.

## 1977 రికార్డును దాటేశాయి

1977లో నమోదైన భారీ వరదల రికార్డును ఇవి దాటేసి ఉంటాయని క్వీన్స్‌లాండ్ ప్రీమియర్ జాన్ మైల్స్ పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో బ్లాక్ మౌంటైన్‌లో 625 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్ల మేర వర్షం కురిసినట్లు తెలిపింది. ఈ స్థాయిలో వర్షపాతం ఇదే తొలిసారి : అధికారులుతుపాను ప్రారంభమైనప్పటి నుంచి 20 చోట్ల మీటరుకు పైగా వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. డెయిన్‌ట్రీ నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 820మి.మీల వర్షపాతం రికార్డయింది. రానున్న 24 గంటల్లో కొన్ని చోట్ల 500మి.మీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాలో ఒక ప్రదేశంలో ఈ స్థాయి వర్షపాతం చవిచూడటం ఇదే తొలిసారి అని అధికారులు భావిస్తున్నారు.

## ఎయిర్‌పోర్టు మూసివేత

తీవ్ర తుపాను కారణంగా నదులు, కాల్వలు కట్టలు తెంచుకుంటున్నాయి. కెయిర్న్స్ ఎయిర్‌పోర్టు నీటమునగడంతో మూసివేశారు. ఇక్కడ కొన్ని విమానాలు రెక్కల వరకు నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలో ఏకంగా 2 మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో అక్కడ భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. మరికొందరు వరదలోనే చిక్కుకుపోయారు. వైద్యశాలలు కూడా నీటమునిగాయి. కెయిర్న్స్ నగరంలోకి మొసళ్లు కొట్టుకొచ్చాయి. ఇప్పటికే సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో దాదాపు 300 మందిని అధికార సిబ్బంది రక్షించారు.

# మళ్లీ కరోనా కలవరం

దేశంలో కరోనా మరోసారి కలవరపెడుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల కేరళలో కోవిడ్-19 కొత్త వేరియంట్ %జేఎన్%-1 నిర్ధారణ అయిన విషయం విదితమే. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అలర్ట్ విధించారు. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 335 కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో యాక్టివ్ పేషెంట్ల సంఖ్య 1,701కి పెరిగింది. యుపి, కేరళలో కరోనాతో ఐదుగురు మరణించారు. దీంతో ప్రభుత్వం దేశవ్యాప్తంగా అలర్ట్ విధించింది. అనేక దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. అన్ని ప్రభావిత దేశాల్లో నిఘా ఉంచాలని, పరీక్షలను కొనసాగించాలని సంస్థ అభ్యర్థించింది. సింగపూర్ లో కూడా %జేఎన్%.1 వేరియంట్‌తో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రద్దీ ప్రదేశాలలో ఫేస్



మాస్క్‌లు ధరించాలని సింగపూర్ ప్రజలను ఆదేశించింది. డిసెంబర్ 3 - 9 మధ్య కోవిడ్-19 కేసుల సంఖ్య 56,043కి పెరిగిన తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కరోనా కారణంగా ఆసుపత్రిలో చేరిన వారి సగటు సంఖ్య 225 నుండి 350కి పెరిగిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటనను జారీ చేసింది.

# తమిళనాడులో భారీ వర్షాలు .. విద్యాసంస్థలకు సెలవు



చెన్నై :

తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు తమిళనాడు దక్షిణ జిల్లాలైన తిరనల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తూత్తుకుడి జిల్లాలో ఒకరు మరణించినట్లు అధికారులు తెలిపారు. తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులో 15 గంటల్లో 60 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తిరునల్వేలిలోని పాలయం కొట్టైలో 26 సెం.మీ కాగా, కన్యాకుమారిలో 17.3 సెం.మీ వర్షపాతం నమోదైంది.కుండపోత వర్షాల కారణంగా ప్రభావిత జిల్లాల్లో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. బ్యాంకులతో పాటు ప్రైవేట్ సంస్థలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేశారు. తూత్తుకుడిలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారి మళ్లించారు. మరికొన్ని సర్వీసులను రద్దు చేశారు. వందేభారత్ సహా 17 రైళురద్దయ్యాయి. పాపనాశం, పెరుంజని, పెచుపారై డ్యాముల నుంచి నీటిని వదలడంతో తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తిరునల్వేలిలోని తామిరబరణి నది పొంగిపొర్లుతోంది. దీంతో మిగులు జలాలను కన్నడ ఛానెల్‌లోకి విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి ) హెచ్చరించింది. కొమోరిన్ ప్రాంతంలో తుఫాను విస్తరణ పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తోంది.ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను మోహరించారు. 7,500 మందిని తరలించి 84 సహాయ శిబిరాలకు తరలించారు. అంతేకాకుండా ప్రభావిత జిల్లాల్లో 4 వేల మంది పోలీసులను మోహరించారు. మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరించారు.

# ఐసిస్ నెట్‌వర్క్ కేసులో ఎన్ఐఏ దాడులు




న్యూఢిల్లీ :

ఐసిస్ (ఐఎస్ఐఎస్) నెట్‌వర్క్ కేసుకు సంబంధించి ఉగ్రవాద నిరోధక సంస్థ (ఎన్ఐఏ) నాలుగు రాష్ట్రాల్లోని 19 ప్రాంతాల్లో సోదాలు చేపట్టింది. సోమవారం ఉదయం నుండి ఎన్ఐఏ దాడులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కర్ణాటకలోని 11 ప్రాంతాలు, జార?ండ్‌లో నాలుగు, మహారాష్ట్రలోని మూడు ప్రాంతాల్లో, ఢిల్లీలో దాడులు జరుగుతున్నాయి. గతవారం సెంట్రల్ యాంటీ టెర్రర్ ఏజన్సీ మహారాష్ట్రలోని 40 ప్రాంతాల్లో దాడులు చేసి 15 మందిని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

# అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ సమావేశం..

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముందస్తు అరెస్టు

అచ్చంపేట:

కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండు పది రోజులు కూడా గడువక ముందే విపక్షాలకు చెందిన నాయకులపై నిర్బంధాలు ప్రారంభమయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో అధికార కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహిస్తున్నది. దీంతో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత గువ్వల బాలరాజును పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్ నుంచి అచ్చంపేట వెళ్తుండగా వెల్దండ వద్ద అడ్డుకున్న పోలీసులు.. మాజీ ఎమ్మెల్యేను పీఎస్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. బాలరాజు విడుదల చేయాలని ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని, పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను అణచివేయాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.



# క్యాబేజీ ఉత్పరివర్తనంలో పరివర్తనమా..!



క్యాబేజీ మొక్క డిఎన్‌ఏలోని ఒక చిన్న భాగాన్ని తొలగించడం ద్వారా తెగుళ్ళ రాకుండా పంట దిగుబడిని పెంచవచ్చని, ఇటీవల పరిశోధకులు వెల్లడించారు. బీజింగ్‌లోని చైనీస్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన స్టేట్ కీ లేబొరేటరీ ఆఫ్ వెజిటబుల్ బయోబ్రీడింగ్ పరిశోధకుల ఫలితం విస్తారమైన పంటకు నాంది పలికింది. ఇప్పుడు మనం చూస్తున్న బిటి విత్తనాల కారణంగా మనకెదురవుతున్న నష్టం వీటి ద్వారా ఉండదని శాస్త్రవేత్తలు హామీ ఇస్తున్నారు. మరి అదేమిటో తెలుసుకుందాం.మన దేశంలో పూర్వం నుంచి సాంప్రదాయ వ్యవసాయం ఆనవాయితీ. అంటే పంట దిగుబడిలోంచి కొన్ని విత్తనాలను మరుసటి సంవత్సరం పంటకోసం దాచుకుని వాడుకోవటమే. కానీ 2002 నుంచి బిటి విత్తనాల ద్వారా అధిక దిగుబడి వస్తుందనే ఆశతో రైతు బిటి విత్తనాలనాశ్రయించడంతో ఇప్పుడు వ్యవసాయమే నిస్సారమైపోయింది. మరి ఇప్పుడు చెప్పేదీ హైబ్రిడు విత్తనాల గురించే కదా.. అంటే ఒక తేడా ఉంది అంటున్నారు నిపుణులు. బిటి విత్తనాలంటే విత్తనం లోపలికి టాక్సిన్ ప్రోటీన్‌ను ఇంజెక్ట్ చేస్తారు. దాంతో పంట తయారైనప్పుడు కీటకాలు వాటిని తినలేవు. అయితే ఇప్పుడు ఈ బయో బ్రీడింగ్‌లో ఎలాంటి టాక్సిన్ మొక్కకు చేరదు. ఒక జన్యుభాగాన్ని తొలగించడం ద్వారా పంట దిగుబడిని పెంచవచ్చునన్నది ఈ ప్రయోగ ఫలితంగా చెబుతున్నారు పరిశోధకులు.

## న్యూక్లియోటైడ్ బేసెస్..

డిఎన్‌ఏ అణువు రెండు పొడవాటి తంతువులను కలిగి ఉంటుంది. ప్రతి తంతువు న్యూక్లియోటైడ్ బేసెస్ అని పిలువబడే నాలుగు సమ్మేళనాలతో కూడి ఉంటుంది. అవి ఎడినిన్, సైటోసిన్, గ్వానైన్, థైమిన్‌లు. వీటిద్వారా ఏర్పడే రసాయన బంధాలను హైడ్రోజన్ బంధాలు అంటారు. ఎడినిన్, థైమిన్ ఒకతంతువుపై, గ్వానైన్, సైటోసిన్ బేస్‌పెయిర్స్ అంటాము. ఇవి డిఎన్‌ఏ తంతువులను విడిపోకుండా కలిపి ఉంచుతాయి.క్యాబేజీ మొక్క (బ్రాసికా ఒలేరేసియా) జన్యువు 18 క్రోమోజోమ్‌లు, 1.06 బిలియన్ బేస్-జతలను కలిగి ఉంటుంది. ప్రతి కణం ఒక్కొక్కటి రెండు చొప్పున తొమ్మిది జతలను కలిగి ఉంటుంది. రెండు క్రోమోజోమ్‌ల జతల్లో, ఒక క్రోమోజోమ్ పుప్పొడి నుండి వస్తుంది. ప్రతి క్రోమోజోమ్ జతలోని డిఎన్‌ఏ ఒకే విధమైన బేస్-జతల క్రమాన్ని కలిగి ఉంటుంది.

## హైబ్రిడైజేషన్..

జతలోని క్రోమోజోమ్‌లలో ఒకదానిలో మాత్రమే ఉత్పరివర్తన జన్యువు ఉన్నట్లయితే, మొక్క పుప్పొడిని తయారుచేయదు. రెండు క్రోమోజోమ్‌లలో ఉంటేనే పుప్పొడి తయారై, పరివర్తన చెందుతుంది. అధిక సామర్థ్యం కలిగిన పురుష-స్టెరైల్ ఉత్పరివర్తన జన్యువుల ద్వారా హైబ్రీడ్ విత్తనాలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో పుప్పొడి తయారయేటప్పుడు ప్రోటీన్ స్థాయి క్రమంగా ఉంటుంది. బేస్-పెయిర్‌ను తొలగించడం ద్వారా క్యాబేజీ పంటలో హైబ్రీడ్ విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఆ తొలగించిన జన్యువు పేరు వీర-షస1. ఈ జన్యువును జూఖీ ప్రోటీన్ బంధిస్తుంది. అలా బంధింపబడిన సమయంలో ప్రొటీన్ తయారు కాకపోయినా, పుప్పొడిని కప్పి ఉంచకపోయినా ఆ జన్యువు సామర్థ్యాన్ని కోల్పోతుంది. అంటే వంధ్యత్వం వస్తుంది. వీర-షస1 ప్రోటీన్ స్థాయి సమతుల్యంగా ఉంటే ఉత్పరివర్తన సక్రమంగా జరిగి పంట దిగుబడి అధికంగా ఉంటుంది.ఇవి సహజ ఫలదీకరణ ద్వారా ఏర్పడిన విత్తనాల కంటే బలమైన మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. ఎందుకంటే కృత్రిమ ఫలదీకరణ లేదా హెటిరోసిస్ వలన త్వరగా, బలంగా పెరిగేందుకు కావలసిన పోషకాలు మొక్కకు అందుతాయి. అయితే హైబ్రిడ్ మొక్కలు విత్తనాలనివ్వవు. సహజంగా ఫలదీకరణ చెంది, ఏర్పడిన విత్తనాలే మరల మొలకెత్తుతాయి. కానీ ఈ ఉత్పరివర్తన ద్వారా ఏర్పడిన విత్తనాలు వంధ్యత్వాన్ని పొందకుండా స్థిరంగా ఉంటాయని కొత్త అధ్యయనాలు వివరిస్తున్నాయి. అదే భవిష్యత్తులోనూ కొనసాగితే ఉత్పరివర్తన వంగడాల ద్వారా మంచి దిగుబడి పంటలను ఆశించగలం.

# బస్సులపై బిగ్ బాస్ అభిమానుల దాడి..

## స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన టీఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్.!

యూట్యూబర్, రైతుబిడ్డ పల్లవి ప్రశాంత్ బిగ్‌బాస్ సీజన్-7 విజేతగా నిలిచాడు. దీంతో బిగ్‌బాస్ చరిత్రలోనే తొలిసారిగా కామన్‌మెన్ కేటగిరీలో విజేతగా నిలిచిన పోటీదారుడిగా రికార్డుల్లో నిలిచాడు. ఇక రన్నరప్‌గా సీరియల్ నటుడు అమర్‌దీప్ నిలిచాడు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణా స్టూడియోస్‌కు అమర్, ప్రశాంత్ అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ప్రశాంత్ విజేత అని ప్రకటించగానే సంబురాలు చేసుకున్నారు. అయితే ఇరువురి అభిమానుల మధ్య మొదలైన వాగ్వాదం పరస్పర దాడులకు దారితీసింది. ఒకరినొకరు తోసుకుంటూ పిడిగుద్దులు గుద్దుకున్నారు. అటుగా వెళ్తున్న టీఎస్ఆర్టీసికి చెందిన 6 సిటీ బస్సులపై దాడిచేసి అద్దాలు పగలగొట్టారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. నిర్వాహకులపై కేసు నమోదుచేశారు. ఇదిలావుంటే.. తాజాగా ఈ ఘటనపై టీఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిమానం పేరుతో చేసే పిచ్చి చెష్టలు సమాజానికి శ్రేయస్కరం కాదు. ప్రజలను సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్సులపై దాడి చేయడమంటే సమాజంపై దాడి చేసినట్టే అంటూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశాడు. ”ఇదేం అభిమానం!.. బిగ్ బాస్-7 ఫైనల్ సందర్భంగా హైదరాబాద్‌లోని కృష్ణానగర్ అన్నపూర్ణ స్టూడియో సమీపంలో ఆదివారం రాత్రి టీఎస్ఆర్టీసికి చెందిన బస్సులపై కొందరు దాడి చేశారు. ఈ దాడిలో 6 బస్సుల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదుచేసి.. దర్యాప్తు చేస్తున్నారు. ఇక అభిమానం పేరుతో చేసే పిచ్చి చెష్టలు సమాజానికి శ్రేయస్కరం కాదు. ప్రజలను సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్సులపై దాడి చేయడమంటే సమాజంపై దాడి చేసినట్టే. ఇలాంటి ఘటనలను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదు. టీఎస్ఆర్టీసీ బస్సులు ప్రజల ఆస్తి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ” సజ్జన్నార్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు.






# పాలకొల్లు చాంబర్ ఉపాధ్యక్షులు రేపూరి సూర్యనారాయణ గుండెపోటుతో మృతి

పాలకొల్లు (పశ్చిమ గోదావరి) :


పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు రేపూరి సూర్య నారాయణ (65) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పట్టణంలో గత 2 రోజులుగా టిటిడి, అన్నవరం ఉత్సవ విగ్రహాలతో జరిగిన కల్యాణోత్సవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన 2 సార్లు చాంబర్ ఉపాధ్యక్షులుగా, కొన్ని నెలలపాటు చాంబర్ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. ఆయన గౌరవార్థం సోమవారం చాంబర్ షాపులకు శెలవు ప్రకటించారు. సూర్య నారాయణ మృతి పట్ల చాంబర్ సభ్యులు సంతాపం తెలిపారు. ప్రస్తుతం ఆయన గోవింద మాలలో ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# చీరకట్టులో హొయలు పోయిన భానుశ్రీ..





## 'గుంటూరు కారం' టీమ్‌పై మహేష్ ఫైర్.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం గుంటూరు కారం . శ్రీలీల, మీనాక్షి చౌదరిలు కథానాయికలుగా నటిస్తుండగా.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక సంక్రాంతికి విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో 'గుంటూరు కారం' ఒకటి. మహేశ్ త్రివిక్రమ్ శైలి మాస్ అంశాలతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి దమ్ మసాలా బిర్యానీ.. ఎర్ర కారం అర కోడి అంటూ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయగా.. ఈ పాట సోషల్ మీడియాను ఒక ఊపు ఊపుతుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ సెకండ్ సింగిల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.



## వేలకోట్లతో కూడా వెలకట్టలేని అభిమానం ఇది

నయనతార ప్రస్తుతం 'అన్నపూరణి' అనే పేరుతో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. తమిళంలో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం చెన్నయ్‌లో శరవేగంగా జరుగుతున్నది. మరి ఆ పాత్ర ప్రభావమేమో గానీ రీసెంట్‌గా నయన్ ఓ బాలికల అనాధ శరణాలయాన్ని సందర్శించి, అక్కడున్న బాలికలందరికీ మంచి విందుభోజనాన్ని తన సొంత ఖర్చుతో అందించింది. తమ శరణాలయానికి నయన్ రావడంతో అక్కడున్న బాలికల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.వచ్చి అమాంతం నయన్‌ను హత్తుకుంటూ ముద్దులు పెట్టేస్తూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నయన్ మాట్లాడుతూ 'నిజంగా ఇవాళ చాలా ఆనందంగా ఉంది. జీవితంలో కొన్ని పనులు చేస్తే ఏదో తెలీని సంతృప్తి. వీళ్లందరూ నాపై చూపిస్తున్న అభిమానం వేలకోట్లతో కూడా వెలకట్టలేనిది. ఈ రోజు వీళ్లతోనే కలిసి భోంచేశాను. ఇక నుంచి ప్రతి ఏడాదీ ఓ రోజు వీళ్లకు కేటాయించాల నుకుంటున్నాను. ఇంకా వీళ్లకోసం ఏమైనా చేయాలి. త్వరలో నే నా నిర్ణయాన్ని చెబుతా' అంటూ తన సంతోషాన్ని వెలిబుచ్చింది.



## మడికట్టుకొని కూర్చుంటే ఇదంతా జరిగేదా?: కృతిశెట్టి

'ఉప్పెన'తో ఉవ్వెత్తున ఎగసిపడే కెరటంలా టాలీవుడ్‌లోకి దూసుకొచ్చిన కృతిశెట్టి.. ఇప్పుడు కోలీవుడ్‌లో బిజీబిజీగా ఉంది. అక్కడ ఏకంగా మూడు సినిమాల్లో నటిస్తున్నది ఈ బెంగళూరుభామ. కార్తికి జోడీగా 'వా వాతియారే'లో నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. 'లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్'(ఎల్ఐసీ)లో ప్రదీప్ రంగనాథన్‌తో జతకడుతున్నది. వీటితోపాటు 'జెనీ'లో జయం రవికి జంటగా నటిస్తున్నది.ఈ మూడు సినిమాలూ వచ్చే ఏడాది విడుదల కానున్నాయి. ఇక తెలుగులో ఓ సినిమా, మలయాళంలో ఓ సినిమా చేస్తూ.. మొత్తానికి సౌత్‌లోని దాదాపు అన్ని భాషలను కవర్ చేస్తున్నది కృతిశెట్టి. తమిళ సినిమాపై ఎక్కువ దృష్టిపెట్టడానికి గల కారణం పై ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆసక్తికరంగా సమాధానం ఇచ్చింది కృతిశెట్టి. 'పర్టిక్యులర్‌గా తమిళ సినిమాపైనే దృష్టి పెట్టాను అనడం తప్పు. కథలు వినే క్రమంలో నచ్చిన కథలకు సైన్ చేస్తున్నాను. నేను నటిని. నటనకు భాషలతో పనేముంది? నేను కన్నడ అమ్మాయిని. తెలుగులో బ్రేక్ వచ్చింది. ఒకే భాషలో చేస్తానని మడికట్టుకొని కూర్చుంటే ఇదంతా జరిగేదా? కేరక్టర్ల గురించి తెలుసుకోవడం.. నచ్చిన పాత్రలను భాషలతో నిమిత్తం లేకుండా చేసుకుంటూపోవడం ఇదే నా పని' అంటూ చెప్పుకొచ్చింది కృతి శెట్టి.

# పంచాయితీ కార్యదర్శి వసూల్ రాజా!... వసూల్!!...

## పోచన్నపేట లో తీర్మానాలు లేకుండా నిధులు స్వాహా?.. కార్యదర్శి ని నిలదీసిన సర్పంచ్, వార్డు సభ్యులు...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సమావేశం లో కార్యదర్శి వసూల్ రాజా గా తీర్మానాలు లేకుండా నిధులు కాజేస్తున్నాడని, సర్పంచ్ , వార్డు సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు సోమవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాదిన్నర పాటుగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండానే ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతూ పంచాయితీ నిధులు స్వాహా చేస్తున్నారని, సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ సమావేశంలో నిలదీశారు. గ్రామంలో కొత్తగా నిర్మించిన ఇళ్ల మార్పిడి పేరిట ఒక్కొక్కరి వద్ద 30 నుంచి 40 వేల వరకు తీసుకోవడం జరిగిందన్నారు. వెంచర్ల పేరిట అనుమతుల కోసం రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు తీసుకోవడం జరిగిందని వెంచర్ యజమానుల నుండి తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు ఇంటింటా వస్తున్నప్పటికీ మోటార్ల రిపేరు పేరిట 1లక్ష 13 వేలు, కార్యదర్శి డ్రా చేసి తీసుకోవడం జరిగిందన్నారు. గత ఆరు నెలల నుంచి , సర్పంచ్ భర్త జీపీ విషయం లో రాక పోవడంతో ఇంటి నల్ల పన్నులు కేవలం 40 వేలు మాత్రమే జమ చేసినట్లు , మిగతా డబ్బులు ఎస్టీవోలో జమ చేయకుండా స్వాహా చేశారన్నారు. వసూళ్ల పైసలన్నీ డైరెక్ట్ గా జీపీ డబ్బులు వాడుకున్నారని , ఒకే ఒక్కసారి గడ్డి మందు స్ప్రే చేసి గడ్డిమందు పేరిట 70,000 వేలు డ్రా చేశారని, సర్పంచ్, వార్డు సభ్యులకు, తెలుపకుండా ఏలాంటి తీర్మానాలు లేకుండానే డబ్బులు డ్రా చేయడం జరిగిందన్నారు. జిల్లా, మండల, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును వివరణ కోరగా, ఎమ్ బీ రికార్డులు లేకుండా, జీపీ తీర్మానాలు లేకుండా ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. జీపీ సమావేశం కార్యక్రమంలో సర్పంచ్ గట్టు మంజుల , వార్డు సభ్యులు మేకల ఉపేందర్ రెడ్డి , జూల చిన్నకృష్ణ , నర్మెట బాలమణి , దత్రపు సంధ్య , గద్ద కరుణ , జిపి సిబ్బంది, పాల్గొన్నారు...

# ఆటో కార్మికుల జీవనోపాది దెబ్బ తీయవద్దు

## ప్రత్యామ్నాయ ఉపాది ప్రభుత్వమే కల్పించాలి ..సిఐటియు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



ఆటో డ్రైవింగ్ జీవనోపాదిగా బ్రతుకుతున్న కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు అన్నారు. సిఐటియు ఆద్వర్యంలో మహిళలకు ఆర్.టి.సి బస్సుల్లో ఉచిత ప్రయాణం మూలంగా ఆటో కార్మికులకు ఉపాది కోల్పోతుండటంతో రామన్నపేట మండల కేంద్రంలో ఆటో కార్మికులు ఆటోలతో బారీ ర్యాలి నిర్వహించి,రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి స్థానిక తహసీర్థార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించి అనంతరం తహసిర్థార్ బహదూర్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాల మూలంగా ఆటో వృత్తిపై ఆదారపడే కార్మికుల కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. ఆటోల్లో ప్రయాణాలు తక్కువవ్వడంతొ రోజు కనీసం కూలీ ఎల్లక,ఇఎంఐ లు కట్టలేక కుటుంబ పోషణ బారమై కార్మికులకు దిక్కు తోచని స్థితి నెలకొన్నదన్నారు. వెంటనే ప్రభుత్వం ఆటో కార్మికుల రక్షణకై చొరవ చూపి ప్రత్యామ్నాయ ఉపాది కల్పించాలన్నారు. నెలకు 12 వేల రూపాయలు బృతి కల్పించి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు లేని పక్షంలో కార్మికులను ఐక్యం చేసి పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్,ఆటో కార్మికులు బచ్చ రాములు,బందారపు శ్రీను,రాస రమేష్,నోముల యాదయ్య,పోచయ్య,సామ గోపాల్ రెడ్డి,నర్సింహ్మా,మారగోని హరిష్,మొటె లక్ష్మణ్,తెడ్డు మల్లేషం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వేతలు ఆలకించి..వినతులు స్వీకరించి..

# ప్రజాప్రతినిధులు, నాయకులకు పల్లా భరోసా



## పరిష్కరించాలని అధికారులకు సూచన, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



సమావేశం

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజవర్గ ప్రజాప్రతినిధులు, నాయకుల వినతులను సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయన నివాసంలో సావదానంగా విన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా వెంటనే కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వారి దృష్టికి తీసు కెళ్లారు..సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు..సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయొద్దని సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యేకు కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేసి కుమార్ శుభాకాంక్షలు చెప్పారు..ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు..ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు సాగునీరు, త్రాగునీరు, రోడ్ల మరమ్మత్తు లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, జిల్లా ప్రజా పరిషత్, పురపాలక సంఘం, ధాన్యం కొనుగోళ్ళు, పరిశ్రమ లు,ఎస్సీ,బీసీ వెల్ఫేర్ శాఖలపై, పౌర సరఫరాలు, తదితర శాఖలపై అధికారులతో సమీక్షించారు..వెంటనే సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రాధాన్యతా క్రమంలో వాటిని పరిష్కరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎంపీపీ మేకల కళింగ రాజు, పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, నాయకులు పసుల ఏబేలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**




ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని అన్నారు. ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్ మిషన్ భగీరథ ఇరిగేషన్ రోడ్లు భవనాలు డబల్ బెడ్ రూమ్ వైద్యం రిజిస్ట్రేషన్ ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు ఎన్ని గృహాలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలుపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు 143 గ్రామ పంచాయతీలు ఉండగా 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా 43 భవనాలు ఇజిఎస్ క్రింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ క్రింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా గ్రావిటీ తో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ కు సంబంధించి భూసేకరణకు రైతులతో మాట్లాడతానని పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా లాటరీ ద్వారా ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు పాస్ బుక్ లు పునః పరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు.అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు ఇట్టి విషయాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలో విధులకు హాజరు అవుతున్నది, పనిచేయు స్థలంలో ఉంటున్నది నివేదిక ఇవ్వాలన్నారు. 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కల్గెలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాలసిస్ రోగులు నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నది తెలపాలని వైద్య విషయంలో పాలేరు ను ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనల మేరకు పనులు జరగాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉద్యోగుల ఫ్రెండ్లి ప్రభుత్వమని, ఇబ్బందులు, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని పాలసీలపై ఇన్ పుట్ ఇవ్వాలని సమిష్టి గా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని రెవిన్యూ, భూ అనేక సెక్టార్లలో సంస్కరణలు తెస్తామని, అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని మంత్రి తెలిపారు. ?ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అదనపు డిసిపి ప్రసాద రావు జిల్లా అధికారులు డివిజన్ పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం ... మంగ యాదయ్య



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన నన్నెబోయిన ఎల్లమ్మ 76 అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృత దేహానికి నివాళు లర్పించారు . అనంతరంకుటుంబసభ్యులను పరామర్శించారు. మృతురాలి దహనసంస్కారాలనిర్వహణకు కుటుంబసభ్యులకు రూ.5వేలు నగదుఆర్థికసహాయంఅందజేశారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మంగ నాగరాజు, నాయకు లు నన్నేబోయిన సైదులు యాదవ్, చంద్రయ్య,అచ్చయ్య , నాగ య్య, శ్రీనయ్య,సైదయ్య, కేసాని లక్ష్మయ్య, వల్లపుదాసు దేవయ్య, కిన్నెర శంకర్, రాచూ రి యాదగిరి, నాగిళ్ళ లింగయ్య,పాంపాటి నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

# మంత్రి దృష్టికి తాగు నీటి సమస్య

## స్పందించిన మంత్రి కలెక్టరుకు ఆదేశం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ప్రతినిధులు, అధికారుల సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ మరియు పట్టణంలోని తాగునీటి సమస్యలపై మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీరు కలుషితం కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతుండడం జరుగుతుందని, సమస్యని వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి? కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించిన మంత్రి అతి త్వరలోనే మిర్యాలగూడ తాగునీటి సమస్యని పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ కు తెలిపారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని, అధికారులకు ఆదేశాలు

## జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




సోమవారం నాడు, కలెక్టరేట్లో అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేష్ కుమార్, సుహాసిని లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, సోమవారం నాడు అక్కిరాజపల్లి గ్రామం ,తరిగొప్పుల మండలం, కు చెందిన స్వరూప తను నిరుపేద కుటుంబానికి చెందిన వారమని రెండు పడకల గది ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు,రఘునాథపల్లి మండలం, గబ్బెట గ్రామానికి, చెందిన సంధ్య తన భర్త మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు, స్టేషన్ఘన్పూర్ మండలం, తాటికొండ కు చెందిన బొల్లం శారద తన భూమిని, తాటి పోచయ్య, ఆగయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని అట్టిపట్టాను రద్దు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు,జనగామ కు చెందిన ఎడ్ల లక్ష్మి తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు,జనగామ పట్టణం కు చెందిన పులి శేఖర్ తమ భూమిని అక్రమంగా పట్టా చేసి కబ్జా చేశారని అట్టి పట్టాను రద్దు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు,బచ్చన్నపేట మండలం, ఎద్దులగూడెం గ్రామానికి, చెందిన రామచంద్రం, తన భూమి యొక్క సర్వే నెంబరు తప్పుగా నమోదు చేశారని అట్టి సర్వే నెంబరు మార్చగలరని దరఖాస్తు చేశారు,ఇలా తదితర విభాగాలకు చెందిన 50 దరఖాస్తులు ఈ సోమవారం నాడు వచ్చాయని ఆయన తెలిపారు,వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో జనగామ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పి రవీందర్ తదితరులు ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ప్రజావాణి పిర్యాదులు పరిష్కరించాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 19 డిసెంబర్ 2023

పేజీలు : 8


## కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు...



వార్త 4లో

# అభివృద్ధికి అంకితమవుదాం



2లో

6 గ్యారంటీల అమలులో అధికారులు భాగస్వాములు కావాలి
జిల్లా అభివృద్ధికి సీఎంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తా
నల్గొండ ప్రజల ఆకాంక్షలను మనమందరం కలిసి నెరవేర్చాలి
రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి
జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మిషన్ భగీరథ, విద్యుత్, రహదారులు,
పౌర సరఫరాలు,వ్యవసాయ శాఖలపై సమీక్షించిన మంత్రి



## పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

వార్త 8లో



## ఫ్లైఓవర్ నిర్మాణానికి జనవరి 2న శంకుస్థాపన

వార్త 8లో



## 108 లో మహిళా సుఖ ప్రసవం

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

తెల్లవారుజామున 4 గంటల 46 నిమిషాలకు బోనగిరి మండలానికి చెందిన ముస్తాలపల్లి గ్రామం నుండి 108 కు సమాచారం అందింది పసునాడు దుర్గా అనే నిండు గర్భిణీ కాన్పు కోసం ఆసుపత్రికి తరలించడానికి 108 కు సమాచారం ఇచ్చారు భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేయడం జరిగింది రెండవ కానుపులో పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగిందిబ మాస్ కుంట గ్రామానికి రాగానే అంబులెన్స్ లోనే డెలివరీ అయింది తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్టు సిబ్బంది తెలిపారు మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించడం జరిగింది ఈఎంటి శశికిరణ్ పైలెట్ మహేందర్ రెడ్డిలను కుటుంబ సభ్యులు అంబులెన్స్ లోనే కాన్పు చేసినందుకు అభినందించారు.

## బిఎల్ఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ



వార్త 4లో

## జనగామలోనే ఉంటా..

జనం సమస్యలను పరిష్కరిస్తా..
-సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు..
- కంఠంలో ప్రాణం ఉండగా బీఆర్ఎస్ ను వీడేది లేదు..
-నియోజవర్గ అభివృద్ధి కోసం పోరాడతా..
-సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

3లో





## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వార్త 8లో

# అభివృద్ధికి అంకితమవుదాం



## 6 గ్యారంటీల అమలులో అధికారులు భాగస్వాములు కావాలి

## జిల్లా అభివృద్ధికి సీఎంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తా

## నల్గొండ ప్రజల ఆకాంక్షలను మనమందరం కలిసి నెరవేర్చాలి

## రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి

## జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మిషన్ భగీరథ, విద్యుత్,రహదారులు,పౌర సరఫరాలు,వ్యవసాయ శాఖలపై సమీక్షించిన మంత్రి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సోమవారం జిల్లాకు విచ్చేసిన మంత్రికి ప్రజలు,అభిమానులు అడు గడుగునా అపూర్వ స్వాగతం పలికారు.చౌటుప్పల్ మండలం ఆందోల్ కట్ట మైసమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి నల్గొండ జిల్లా పర్యటనకు బయలు దేరారు. చౌటుప్పల్ చౌరస్తా, పంత%శీ%గి టోల్ ప్లాజా, చిట్యాల సెంటర్, నార్కట్ పల్లి గుండా ,నల్గొండ పట్టణంకు చేరుకున్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.నల్గొండ పట్టణం లో మర్రి గూడ బైపాస్ సెంటర్ వద్ద నుండి ఇంటి వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. నివాసం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ె వాలికాప్టర్ నుండి పూల వర్షం కురిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్,అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్ లు మొక్క అంద చేసి స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోలో మిషన్ భగీరథ, విద్యుత్, రహదారులు, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖలపై సమీక్ష నిర్వహించారు.



ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చట్ట సభల ద్వారా శాసనాలు చేస్తుందని,ప్రభుత్వ పాలసీ లు అమలు చేయడం ఉద్యోగులు బాధ్యత అని అన్నారు.జిల్లా లోని వివిధ శాఖలు అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకారం అందిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు.అధికారులు నిస్పాక్షపాతంగా పనిచేయాలి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మీద పేదలకు చాలా నమ్మకం, ఆశలు ఉన్నాయి.. వారి ఆశల్ని మనమందరం కలిసి నిలబెట్టాలని, తమ ప్రభుత్వం అధికారులు, ఉద్యోగులను గౌరవిస్తు ందని, నిబంధనల మేరకు నడచుకోవాలని అన్నారు. ప్రభుత్వంకు ప్రతి రోజూ ముఖ్యమని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు.మిషన్ భగీరథ పై సమీక్ష లో మాట్లాడుతూ 50 వేల పైచిలుకు కోట్లు ఖర్చు చేసిన మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీళ్లు ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమని అన్నారు.ఏ గ్రామానికి పోయినా ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు.. వచ్చిన అవి కల్తీగా ఉంటున్నాయని ఫిర్యాదులు చేస్తున్నారు అని మంత్రి కోమటి రెడ్డి,శాసన సభ్యులు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, ఎం.శామ్యూల్, బాలూ నాయక్ సమావేశం లో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.మంత్రి మాట్లాడుతూ ప్రతి రోజూ మిషన్ భగీరథ నీరు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో రోజు తప్పించి రోజు



నీటి సరఫరా జరుగుతోందని ,మిషన్ భగీరథలో బోర్ వాటర్ కలుస్తోంచని, కనగల్ మండలం జి.ఎడవల్లి గ్రామం లో బోర్ వాటర్ రావడం లేదు,మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరగడం లేదని తెలిపారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ లో మిషన్ భగీరథ ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతున్నట్లు మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.మంత్రి స్పందిస్తూ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ స్వయంగా పర్యటించి సమస్య పరిష్కరిస్తారని కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు.నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ పైపు లైన్ లు వేసి నల్లాలు బిగించ లేదని,సి.సి.రోడ్డు వేసి ధ్వంసం చేశారని,రోడ్లను పునరుద్ధించాలని అన్నారు. ఔర వాని,చౌడం పల్లి,నార్కట్ పల్లి పట్టణం సూర్య నగర్ లో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదని తెలిపారు. సక్రమంగా మిషన్ భగీరథ నీరు గ్రామాల్లో సరఫరా కావడం లేదని తెలిపారు. సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా ఎన్ని రోజులు జరుగుతుంది ఎన్ని నల్లా కనెక్షన్ లు బిగించారు.ఎంత పరిమాణం లో నీటి సరఫరా తదితర అంశాలపై నివేదిక రూపొందించి నట్లు, శాసన సభ్యులకు అంద చేసి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.దేవరకొండ నియోజక వర్గం లో,తుంగతుర్తి నియోజకవర్గం లో కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా లో సమస్యలను దేవరకొండ శాసన సభ్యులు బాలూ నాయక్,తుంగతుర్తి శాసన సభ్యులు ఎం.శామ్యూల్ సమావేశం లో ప్రస్తావించారు. జడ్.పి.చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గంలో గ్రామాల్లో నీటి సరఫరా అందడం లేదు,చిన్న చిన్న లోపాలు ఉన్నాయి సరి చేయాలని కోరారు.మిషన్ భగీరథ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ సమావేశాలు తర్వాత ప్రతి నియోజకవర్గం లో మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన పనులు శాసన సభ్యులకు వివరించి సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వారం ప్రతి మండలం లో రెండు గ్రామాలు తీసుకుని ప్రజలకు మిషన్ భగీరథ శుద్ధి చేసిన నీరు తాగే లా అవగాహన కలిగిస్తామని తెలిపారు.ప్రతి రోజూ మిషన్ భగీరథ రక్షిత నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని మిషన్ భగీరథ పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ లు పనులు లోపాలు ఉన్న చోట పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,లెకుంటే ఆ కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టి రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా రికవరీ చేయాలని ఆదేశించారు.జిల్లాలో విద్యుత్ సమస్యలు ఉండకూడదని,సబ్ స్టేషన్ల ఏర్పాటు, విస్తరణ కోసం టెండర్లు పిలిచి పనులు చేయకపోవడం పట్ల అధికారులని మంత్రి వివరణ కోరారు.కరెంట్ షాక్ తో మరణించిన 32 మందికి కంపెన్షషన్ ఇప్పటికి ఇవ్వకపోవడం బాధాకరం..వెంటనే చర్యలు చేపట్టి వారికి కంపెన్సేషన్ ఇవ్వాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.విద్యుత్ సమస్యలు తీర్చేందుకు కావాల్సిన నిధుల వివరాలు ఇస్తే సీఎంతో మాట్లాడి నిధులు మంజూరి చేయిస్తానని మంత్రి తెలిపారుకరెంట్ సమస్యలు ఉన్నాయని రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. పవర్ కు సంబంధించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.గ్రామాల్లో లూప్ లైన్ లు తొలగించి ప్రమాధాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుకు సంబందించి అంచనాలు రూపొందించి ప్రతి పాధనలు జిల్లా కలెక్టర్ ద్వారా సమర్పించాలని,నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యవసాయ శాఖ ద్వారా వానాకాలం 2023-24 సీజన్ లో ధాన్యం సేకరణ,రైతులకు మద్దతు ధర చెల్లింపుపై మంత్రి మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయించిన పెండింగ్ లో ఉన్న వారికి త్వరగా చెల్లింపు చేయాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా చౌక ధరల దుకాణాల ద్వారా ఒక రూపాయి బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ పేదల సమస్యలు తీర్చే డిపార్ట్మెంట్..ఎక్కడ డీలర్లు ఖాళీలు ఉండకూడదని తెలిపారు. నల్గొండ, ముషంపల్లి,ధర్మారం రోడ్డు పై మంత్రిగా మొదటి సంతకం చేశాను.పనులు ఎక్కడ వరకు వచ్చాయని మంత్రి అధికారులను వివరణ కోరారు.ఆర్థిక శాఖలో ప్రాసెస్ లో వుందని మంజూరు కాగానే టెండర్ లు పిలిచి పనులు మొదలు పెడతామని ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తెలిపారు. రాయగిరి మోత్కూరు రోడ్డు పనులు,దర్వేశిపురం బ్రిడ్జి పనులు,మునుగోడ్ నియోజక వర్గం లో నూతనంగా మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఎం.ఎల్.సి.నర్సి రెడ్డి మాట్లాడుతూ మాడుగులపల్లి నుండి మోత్కూరు రోడ్డు సింగిల్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా మార్చాలని కోరారు.మనమందరం కలిసి సమస్యలు లేని నల్గొండని నిర్మిద్దాం అన్నారుఅధికారులు ఏదైనా సమస్య ఉంటే నన్ను నేరుగా కలిసి చెప్పండి..అధికారులకి మంత్రి అభయం ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ పదోన్నతి పై ఆరోగ్య శాఖ డైరెక్టర్ గా వెలుతున్నందున శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించారని, కలెక్టర్ గా వారు అందించిన సేవలు జిల్లా ప్రజలు గుర్తుంచుకొంటారని అన్నారు. ఈ సమావేశంలో ఎం.ఎల్.సి. నర్సి రెడ్డి,జడ్.పి.చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,శాసన సభ్యులు వేముల వీరేశం,బత్తుల లక్ష్మారెడ్డి,ఎం.శామ్యూల్,కుందూరు జయవీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి,సి.ఈ చెన్నా రెడ్డి,ఎస్.ఈ.వెంకటేశ్వర్లు,అర్.%డ%బి ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి,ఎస్.ఈ.రాజేశ్వర్ రెడ్డి,ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్. ఈ.చంద్ర మోహన్,డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మంత్రికి పుష్ప గుచ్చాలు,శాలువా కప్పి సత్కరించారు.

# జనగామలోనే ఉంటా..

**జనం సమస్యలను పరిష్కరిస్తా..**

**-సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు..**

**- కంఠంలో ప్రాణం ఉండగా బీఆర్ఎస్ ను వీడేది లేదు..**

**-నియోజవర్గ అభివృద్ధి కోసం పోరాడతా..**

**-సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ ప్రాంత అభివృద్ధి కోసం వచ్చాను, సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, పేద ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం మండలంలోని వడ్లకొండ గ్రామ శివారులో ఉన్న ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జనగామలో పార్టీ బలంగా ఉందని, నియోజకవర్గంలో బీఆర్ ఎస్ గెలవాలి, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే దృఢ సంకల్పంతో కార్యకర్తలంతా అద్భుతంగా, ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా పనిచేశారన్నారు. 130గ్రామాలకు గాను 120 గ్రామాల్లో తనకు స్పష్టం మైన మెజారిటీ వచ్చిందన్నారు. ఏ ఒక్క నాయకుడు పైసలు కోసం పనిచేయలేదని, కేసీఆర్ పై ఉన్న నమ్మకంతో పనిచేశారని, వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తు న్నానన్నారు. వచ్చే ఐదేళ్లు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, చట్ట పరిధిలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూస్కుంటానని, ఐదేళ్ల జీతం పేద ప్రజల అవసరాలకు ఉపయోగిస్తానని చెప్పారు. నేను జిల్లాకేంద్రంలో ఇల్లు కట్టుకోవడం తప్ప..ఒక్క సెంట్ భూమి కొనలేదని, ఎలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయనని స్పష్టం చేశారు. ప్రతి పేదవాడికి పైసా ఖర్చు లేకున్నా వైద్యం అందిస్తానని, ఇప్పటికి నీలిమ హాస్పిటల్ లో రూ.60లక్షల విలువజేసే వైద్యం అందించానని, ప్రస్తుతం 30 మంది చికిత్స తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా న్యాయపరంగా నియోజకవర్గానికి రావాల్సిన నిధులు రావల్సిందేనని, అభివృద్ధి కోసం మంత్రులకు దగ్గరకు వెళ్తానని, కొట్లాడి నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. ఇక గవర్నర్ ప్రసంగం పూర్తిగా అసత్యాలు, అభూత కల్పనలతో ఉన్నదన్ననారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆస్తుల వివరాలను చెప్పకుండా, కేవలం అప్పుల గురించే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. ఆ సాకుతో ఆరు గ్యారెంటీల అమలును అటకెక్కించాలని చూస్తున్నదన్నారు. ప్రభుత్వం హామీలను అమలు చేయకుంటే ప్రజల తరపున అసెంబ్లీలో గొంతు విప్పుతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి భాష ఎంత దుర్మార్గంగా ఉందని, ఇంత సంస్కారం లేకుండా, ఆసభ్యకరంగా మాట్లాడే ముఖ్యమంత్రి, మంత్రులు గతంలో ఎవరూ లేరన్నారు. నా మీద కూడా సోషల్ మీడియాలో అస్యతాలు ట్రోల్ చేస్తున్నారని, కంఠంలో ప్రాణం ఉండగా బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటా. రాజకీయాల్లో ఉన్నంత వరకు కేసీఆర్ వెంటే ఉంటానని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఎవరూ బాగా సేవ చేస్తారో మీరే అలోచించి చెప్పాలని, మనందరం ఐక్యగా ఉండి పని చేసి, గెలిపించుకుందామన్నారు. ప్రభుత్వం లేదని ఎవరూ భయపడనవసరం లేదని, కాంగ్రెస్ అభ్యర్థి చిల్లరగా రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా, మనం ఓపికతో ఉన్నాం కాబట్టి గెలుపొందామని, రేపు కూడా గ్రామాల్లో కూడా ఎవరితో కొట్టాడొద్దని సూచించారు. తాను జనగామలో నే ఉంటానని, అందరికీ అందుబాటులో ఉంటానని, ఎవరూ వచ్చిన అందరినీ కలుస్తానని ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు హాజరయ్యారు.

# అనారోగ్యం తో అంటరానిదిగా బాధపడుతున్న ఆరోగ్యశ్రీ పథకం అధునీక చికిత్స చేయాలి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

అనారోగ్యానికి గురైతున్న ఆరోగ్యశ్రీ పథకం దివంగత నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యానికి గురవుతున్నట్లు పేద ప్రజలకు వచ్చేటువంటి వ్యాధులను నయం చేసే స్థితిలో లేని రాష్ట్ర ప్రభుత్వాలు పేదవారు వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నటువంటి పరిస్థితిని గమనించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు వైద్యంపై భరోసా కల్పించారు తదనంతరం జరిగిన పరిణామాలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జూన్ 2 2014 సంవత్సరం నుండి ఆరోగ్యశ్రీ సేవలు కొంత మందకొడిగనే సాగాయి ఆరోగ్యశ్రీ వైద్యం అంటేనే అంటరాని ఉచిత వైద్యం అన్నట్లుగా డబ్బులు లేకుండా వచ్చే పేదవారు మాత్రమే అన్నట్లుగా వైద్యులు వైద్య నిర్వాహకులు దవాఖానాల్లో వీఆర్వోలను నియమించినప్పటికీ వీఆర్వోలు సైతం దవఖాన పక్షాన్ని మాట్లాడుతూ పేద రోగులకు వారి రోగాన్ని ఆసరా చేసుకొని బయోత్పాతం సృష్టించి డబ్బులు ఇస్తేనే వైద్యం చేస్తాము ఆరోగ్యశ్రీ రావాలంటే ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకోవాలంటే చాలా సమయం పడుతుందని ఆ సమయం వచ్చేసరికి ప్రాణం ఉంటుందో గాలిలో కలుస్తుందో మాకు తెలియదని అది అప్రూవల్ వచ్చేవరకు రెండు రోజులు పడుతుందని కనీస వివరాలు కూడా రోగికి తెలియజేయకుండా రోగి బంధువులతో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ డబ్బులు కడితేనే వైద్యం చేసే పరిస్థితులు గతంలో దాపురించినాయి 10 లక్షలకు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఆరోగ్యశ్రీ ఆరోగ్యమైనటువంటి వైద్యం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు పేద రోగులు కోరుకుంటున్నారు దవఖానాల మీద నియంత్రణ ఉండాలి దవాఖానాల్లో స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థల ద్వారా ఉచిత వైద్యం పేదవారికి అందే విధంగా ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని గౌరవమైన వైద్యం చేయాలని పేద రోగులు కోరుకుంటున్నారు.




# ఖమ్మం , మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గా పొంగులేటి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్ చార్జ్ గా రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రులకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఖమ్మం మహబూబాబాద్ స్థానాలు పొంగులేటికి అప్పగించారు.

# 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కో రద్దు విషయంలో కలెక్టర్ నిర్లక్ష్యం విడాలి

**వెంటనే అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కో ను ఎత్తివేసిన విషయంలో జనగాం జిల్లా కలెక్టర్ శివలింగయ్య నిర్లక్ష్యం చేస్తున్నాడని, వెంటనే 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోను ఎత్తివేసి అట్టి భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోము ఎత్తివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మంది పేదలతో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా 174 సర్వే నెంబరు లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి 8 ఎకరాల 10 గుంటల భూమిని జెడ్పీ వైస్ చైర్మన్ భర్త ఆయన గిరబోయిన అంజయ్య ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. కోర్టులను రెవిన్యూ అధికారులు అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ అసైన్డ్ భూమిపై స్టేటస్కో తీసుకువచ్చి తన భార్యకు ఉన్న పదవిని అడ్డం పెట్టుకొని అట్టి భూమిని పేదలకు పంచాలని న్యాయపోరాటం చేసిన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను సుపారి గ్యాంగ్ కు సుపారీ ఇచ్చి హత్య చేయించడం జరిగిందన్నారు. ఈ ఘటన జరగడానికి అట్టి భూమిపై ఉన్న స్టేటస్కోను రద్దు చేయకపోవడమే ప్రధాన కారణంగా ఉందన్నారు. అదేవిధంగా అట్టి ప్రభుత్వ అసైన్డ్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలపై సిపిఎం నాయకులపై 73 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. ఇంత జరిగినా జిల్లా కలెక్టర్ గారు 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోను రద్దు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, కావున 10 రోజులలో స్టేటస్కోను రద్దు చేయకుంటే పేదలను సమీకరించి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు పర్వతం నరసింహులు, వెంకటమ్మ, యాదగిరి, రాజవ్వ, బుచ్చవ్వ, బాలరాజు, యాదగిరి, నరేష్ ,కరుణాకర్, అర్చన, కవిత, యాదయ్య,శోభ, లక్ష్మి, పద్మ, కలమ్మ, సుమలత, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు,...





## –ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారు. కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే....

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ముమ్మర ప్రచారం.సమిష్టి కృషితో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 85,576 ఓట్ల మెజారిటీతో చారిత్రాత్మక విజయాన్ని అందుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద. నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలకు అభినందిస్తూ సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం గార్డెన్స్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో కృతజ్ఞతా సభ నిర్వహించారు.ఈ సందర్భంగా. ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నా రాజకీయ ప్రస్థానంలో ఇంతటి అపూర్వ విజయాన్ని కట్టబెట్టినందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశానన్నారు. ఇది నా ఒక్కడి గెలుపు కాదని.మనందరి సమిష్టి విజయమని తెలియజేశారు. మీరంతా వివేకానంద మా ఇంటి వ్యక్తి అనుకోని ఓటు వేసి, ఇతరులతో కూడా ఓటు వేసేలా వారిని ప్రోత్సహించారు కనుకే నా జీవితంలో మరిచిపోలేని విధంగా రాష్ట్రం మొత్తం కుత్బుల్లాపూర్ గురించి చర్చిస్తూ మన అభివృద్ధి గురించి మాట్లాడుకునేలా చేశారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారు. ఇంతలా నా వెంట ఉండి నా గెలుపుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తల మేలు మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, నాగరాజులను కలసిన ఎస్సీ డిపార్ట్మెంట్ ముఖ్య నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచిన నాయిని రాజేందర్ రెడ్డిని మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు నీ హనుమకొండ ఎస్సీ డిపార్ట్మెంట్ కి సంబంధించిన జిల్లా కమిటీ మరియు మండల కమిటీ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీలు క్రైస్తవుల ఓట్లు 80 శాతం కాంగ్రెస్ కు వేశారని అన్నారు. ఎమ్మెల్యేలను కలిసిన నాయకులు తమ సమస్యల గురించి వివరించగా ఎవరికి ఏలాంటి సమస్యలు ఉన్న ఆ సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తానని ఎవరికి ఏం కష్టం వచ్చినా మాకు చెప్పండి అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు కె ఆర్ నాగరాజు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ రామకృష్ణ మరియు జిల్లా కమిటీ మండల కమిటీ గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఒకటో డివిజన్ కార్పొరేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఐ.సి.సి ఇంచార్జ్ మాణిక్ రావ్ థాక్రే ని కలిసి అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలని కోరిన భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. ఏ ఐ సి సిజనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ మాణిక్ రావ్ థాక్రే సోమవారం ఉదయం మాజీ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యమ్. అంజన్ కుమార్ యాదవ్ ఆఫీస్ ఎమ్మెల్యే క్వార్టర్స్, ఆదర్శ నగర్ కు వచ్చిన సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఏఐసీసీ ఇన్చార్జ్ మాణిక్ రావు ఠాక్రే ని కలిసి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో పార్టీని తన భుజాలపై నడిపించిన అంజన్ కుమార్ యాదవ్ సేవలను గుర్తించి వారికి మినిస్టర్ పదవి ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో, యాదవులకు సముచిత స్థానం కల్పించలేదు అని దానికోసం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ పార్ల మెంట్ సభ్యులు, మరియు రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మందడి అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించ వలసిందిగా డిమాండ్ చేశారు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, అందెల కుమార్ యాదవ్, డైరెక్టర్ పెదరాజుల మధు, జావేద్, అంజత్, నీలం శ్రీనివాస్ యాదవ్, యాదవ్ సంఘం బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు చొరవ తీసుకోవాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ను కలిసి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆదివారం కలిసి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు హెల్పర్ల సంఘం నాయకులు జూలకంటి మల్లేశ్వరి, విజయ, తిరుమలగిరి నాగమణి, తిరుమలేశ్వరి, సుజాత, చిట్టిపోలు స్వరాజ్యం, విజయ, ఆయా కాంత మాట్లాడుతూ పే స్కేల్ అంగన్వాడీలకు ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంకల్పించాలని, పిహెచ్సి సెంటర్లలో గర్భిణీకి, బాలింతలకు వంట వండే అదనపు భారం తీసివేయాలని, అంగన్వాడీ టీచర్లకు ఇంటి స్థలాలు ఇల్లు కట్టించుకునే విధంగా సహాయం అందజేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతి పత్రం సమర్పించామన్నారు.

# క్రికెట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన. బీఆర్ఎస్ నేత...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరది.డి.పోచంపల్లి గండి మైసమ్మ లో నూతనంగా.ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ట్రైనింగ్ సెంటర్ ను నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్. శంభీపూర్ కృష్ణ. సోమవారం.ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, నాయకులు శామీర్పేట్ హన్మంత రావు, విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంబరి ఆంజనేయులు, మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము చిన్న కుమార్తె పరంగి రోజశ్రీ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు. బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. నిరుపేద పిల్లలకి నోటుబుక్స్ మరియు పెన్నుల్ని అందించాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యేకు కొన్ని నోట్ బుక్స్ పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిల్లలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు, తమ్మడబోయిన అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ,పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవ చేయడంలో ఆర్.కే.వై టీమ్

## సదా మీ సేవలో ఆర్కే వై టీం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

. సోమ వారం రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లిలో ఉన్నటువంటి పేదలకు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో అందరికీ దుప్పట్లు పంపిణీ చేయాల్సిందిగా ఆర్ కే వై టీం సభ్యులను ఆదేశించారు, ఆర్.కే.వై టీం ప్రధాన కార్యదర్శి గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో మరియు లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఫుట్ పాత్ లపై జీవనం సాగిస్తున్నటువంటి నిరుపేదలకు దాదాపు 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ దాదాపు గత మూడు సంవత్సరాలుగా రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని గెలుపు ఓటములకు సంబంధం లేకుండా



అనునిత్యం ప్రజల కోసం సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా రవికుమార్ యాదవ్ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, జాజారావు రాము, చంద్ర మాసిరెడ్డి,మల్లేష్ ముదిరాజ్, దుర్గేష్, నరేష్ చారి, జలపతి హరికృష్ణ, తదితరులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పడిపూజలో పాల్గొన్నవడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



హనుమాన్ నగర్ లోని కన్నె స్వామి శివ ఇంటి వద్ద నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం కన్నె స్వామి శివ జన్మదినం సందర్బంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్‌లలో జోరుగా అక్రమ నిర్మాణాలు

## లంచం కొట్టు అదనపు అంతస్తులు కట్టు అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న అధికారి, చైన్ మెన్ లు











**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

కంచే చేను మేసిన చందంగా అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారే అండగా నిలబడి ప్రోత్సహిస్తున్నాడు. ప్రభుత్వ అందయానికి గండీ కొడుతూ అందినకాడికి దండుకొంటున్నాడనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో గల శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్ ల పరిధిలోని శ్రీరామ్ నగర్ ఎ, బి, సి, బ్లాకుల్లోను, రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాలనిల్లో కేవలం రెండు, మూడు అంతస్థులకు అనుమతులు తీసుకొని నాలుగు, నుండి ఏడు ఆ పైన పెంట్ హౌస్ లు నిర్మిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న అక్రమ నిర్మాణం దారుల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. వీటిని నిర్మూలి%శీ%చాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారి, క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే చైన్ మెన్లు లక్షల రూపాయల లంచం పుచ్చుకొని అండగా నిలుస్తున్నారనే ఆరోపణలున్నాయి. సర్కిల్ మొత్తానికి ఒక్కరే సెక్షన్ అధికారం ఉండడంతో చైన్ మెన్లు కలిసి లంచాలకు తెరలేపి అక్రమ నిర్మాణాలకు వంతపాడుతూ లక్షలు వెనుకేసుకుంటూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నారని స్ధానికులు వాపోతున్నారు. విశ్వ నగరం గా విలసిల్లే నగరం పరిమితి కి మంచి ఇళ్ళ నిర్మాణము, అందులో నివశించే జనాభా వల్ల త్రాగు నీరు, డ్రైనేజ్ సమస్యలు ఉత్పన్నమయ్యే చివరకు రోడ్డు మీద మురుగు నీరు రోడ్ల మీద విలయ తాండవం చేస్తూ ఉన్నా పట్టించుకునే వారు లేరని స్ధానిక ప్రజలు వాపోయారు.

## చర్యలు తీసుకుంటారా ?

ఈ వ్యవహారం పై ద్రుష్టి సారించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజు నోడల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అదేశించారు. కానీ ముందే ముడుపులు పుచ్చుకున్న అవినీతి అధికారులు అందరిపై చర్యలు తీసుకుంటారా లేకపోతే బడా బాబులను వదిలేసి చిన్న, చిన్న వారిపై తూ తూ మంటూ కంటి తుడుపు చర్యలతో సరిపెడతారా అనేది వేచి చూడాలి అంటున్నారు స్థానికులు.

# రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన టిజీవో సంఘం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో టీజీవో యూనియన్ పిలుపుమేరకు మర్యాద పూర్వక ంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధంను కొనసాగిస్తోందన్నారు. ఉద్యోగుల పక్షాన వెన్నంటి ఉంటోందని స్పష్టం చేశారు. ఉద్యోగ సమస్యలు పరిష్కార మార్గం చూపించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుందని రాష్ట్ర పురోగతి సాధించడంలో అధికారులు ముందుండాలని వారి భాగ్యస్వామ్యం ఈ ప్రభుత్వంలో అధికముగా ఉండాలని కోరినారు. మంత్రి ని కలిసిన వారిలో టిజివో ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ ఉష శ్రీ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ ట్రెజరర్ శేషు



ప్రసాద్ టౌన్ ప్రెసిడెంట్ నాయుమ్ పాషా జిల్లా బాధ్యులు డాక్టర్ హరికిషన్ మోదుగు వేలాద్రి యన్ వి.కృష్ణారావు గణేష్ కనపర్తి వెంకటేశ్వర్లు రవీంద్ర బాబు సర్వేశ్వరరావు బాలాజీ వెంకన్న సుధారాణి రామకృష్ణ డాక్టర్ వేణుమాధవ్ వినయ్ లావణ్య నాగమణి మాధవ రావు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఫర్టిలైజర్ షాపులపై చర్య తీసుకోవాలి

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి

అక్షిత న్యూస్ మాడుగులపల్లి:



మండల కేంద్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఫర్టిలైజర్ షాప్లో దోపిడి పెరుగుతూనే ఉందని ఫర్టిలైజర్ షాప్ యజమానులు వ్యాపార లాభార్జన ధ్యేయంగా వినియోగదారుల నుండి ఎమ్ఆర్పి రేటు కంటే అధిక ధరలకు, ఒరిజినల్ బిల్ ఇవ్వకుండా విక్రయిస్తున్న నందు వలన సామాన్య రైతులకు భారం ఏర్పడి ఎరువులు మందులు కొనలేని స్థితిలో ఉన్నారని వినియోగదారుల ఫోరం దృష్టికి తీసుకుపోతామని అన్నారు. అదేవిధంగా ఫర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ మరియు ఎక్స్ పైర్ డేట్ ఎరువులను మందులను అమ్మడం వలన ఆరు కాలం కష్టపడే రైతులు తాము కొనుగోలు చేసుకున్నా మందులు ఎరువులు వలన పంటలు నష్టపోయి తగిన దిగుబడి రాక ప్రజలు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయన్నారు. ఈ విధంగా నకిలీ ఎక్స్పైరీ డేట్ ఎరువులు మందులను అధిక ధరలకు అమ్ముతున్న ఫర్టిలైజర్ షాప్ ల పై అగ్రికల్చర్ ఏఓ అధికారి తనిఖీలు నిర్వహించి..వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫర్టిలైజర్ యజమానులు ఇలానే అక్రమాలకు పాల్పడితే వారిపై కన్స్యూమర్ కోర్టు ద్వారా మరి లైసెన్సులను రద్దు చేస్తూ వారిపై కఠినమైన శిక్షలు పడేలా చేస్తామని తెలిపారు.

# అఖిల భార తీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సందీప్ రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: డిసెంబరు 7,8,9,10 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన ఏబీ వీపీ 69వ జాతీయ మహాసభల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో %ూదీవూ% తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు %ణతీ%. జానా రెడ్డి గారు ప్రకటించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన సందీప్



రావు ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఎడ్యుకేషన్ లో %ూష్ట్ర.ణ% చేస్తున్నారు. గతంలోనూ సందీప్ కేయూ ఏబీవీపీ శాఖ అధ్యక్షులుగా, స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ గా రెండు దఫాలుగా అలాగే ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులు గా పనిచేశారు. సందీప్ నియామకంపై ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు, వర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# బండారి ప్రకాష్ గౌడ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న.బండి రమేష్.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ప్రకాష్ గౌడ్ ఆరవ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. బండారి ప్రకాష్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం బండారి ప్రకాష్ గౌడు చేసిన కృషినీ కొనియాడారు. మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజేఆర్ అనుచరుడుగా ఎంతో పేరు తెచ్చుకొని ప్రజల హృదయాలలో నిలిచిపోయాడని ప్రజల కోసం అహర్నిశలు తపించేవాడని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి నాయకులు కొంతమంది మాత్రమే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సీనియర్ నాయకురాలు పుష్పారెడ్డి, నవీన్ గౌడ్, అబ్దుల్ బాకీ,రమేష్,దీపక్, మహేందర్, అనిల్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



# గుండ్రంపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను మరమ్మతులు చేయించాలి

అక్షిత, చిట్యాల:

చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో గత కొన్ని నెలల నుండి పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మరమ్మతు చేయించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం డిమాండ్ చేశారు. ఇటీవల గ్రామంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని గుండ్రంపల్లి చుట్టుపక్కల ఉన్న ఏపూర్, వెలిమినేడు, చౌటుప్పల్ లోని పరిశ్రమలలో పనిచేస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు, గ్రామాల్లో తిరుగుతూ వ్యాపారాలు చేసుకునే వ్యక్తులు రెక్కి నిర్వహించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. కాబట్టి గ్రామంలో పనిచేయున టువంటి సీసీ కెమెరాలను వెంటనే మరమ్మత్ చేయించి దొంగతనాల నివారణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు..

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షిత, చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని మహేష్ అనారోగ్య కారణం చేత మృతిచెందడంతో ఎమ్మెల్యే వీరేశం ఆదేశానుసారం కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాతా నరసింహ గౌడ్ సోమవారం మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కాటం సత్తయ్య, ఏనుగు సుధాకర్ రెడ్డి, అంశాల సత్యనారాయణ, గోలి మహేష్, నాతి గోపాల్, వరికుప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జ్ ఎస్ ఐ గా దామోదర్

చేర్యాల,డిసెంబర్ 18 అక్షిత ప్రతినిధి:

దుబ్బాక నుండి చేర్యాల పోలీస్ స్టేషన్ కార్యాలయానికి నూతనంగా ఎస్సైగా దామోదర్ ఆదివారం రావడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ మీడియాతో మాట్లాడుతూ చేర్యాల పి ఎస్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



# ఖమ్మంలో ఘనంగా జిల్లా ఆసుపత్రి డైటీషియన్ డాక్టర్ సూర్యపోగు మేరీ జన్మదిన వేడుకలు

**-సూర్యపోగు మేరీకి పలువురి శుభాకాంక్షలు**

**-జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మొక్కను నాటిన సూర్యపోగు మేరీ**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం ప్రభుత్వాసుపత్రి డైటిషియన్ డాక్టర్ సూర్యపోగు మేరీ జన్మదినోత్సనోవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలో అమే జన్మదిన వేడుకలు సోమవారం ఘన%శీ%గా జరిగాయి.తొలుత ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆమె మొక్కను నాటారు. అనంతరం పలు ప్రాంతాల్లో సాయంత్రం చిన్నారులకు మిఠాయిలు పంచారు.ఈ మేరకు పలువురు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ దివ్య,వసుమతి టీయూడబ్ల్యూజే (టిజేఎఫ్ ) ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జర్నలిస్ట్ షేక్ జానీపాషాలు ఆమెకు బర్త్ డే విషెష్ తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తనపుట్టినరోజు పురస్కరించుకొని రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఇచ్చిన పిలుపులో భాగంగా తాను.ప్రతి అకేషన్ను బట్టి ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటుతూ వస్తున్నానని తన జన్మ దినిత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటడం జరిగిందని హరిత తెలంగాణ దిశగా తాను కూడా భాగస్వామినీ అవుతానని ఆమె అన్నారు.డైటిషియన్ డాక్టర్ సూర్యపోగు మేరీ బర్త్ డే సందర్భంగా పలు వైద్యాధికారులు పలువురు వైద్యులు విద్యావేత్తలు ప్రముఖులు ఆమెకు బర్త్డే విషెస్ తెలిపారు.



# బాధిత కుటుంబానికి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండలం మాదాయి పల్లి గ్రామానికి చెందిన ఆయిల్ రాఘవేందర్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయ అందజేశారు. ఈ కార్యక్రమంలో బయ్యు యాదయ్య, శ్రీను,సత్యం గౌడ్,శ్రీరామ్,శ్రీకాంత్ ,అవినాష్,గౌడ్,అభిలాష్ గౌడ్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు వినతి పత్రం

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**



నల్లగొండ నియోజకవర్గ పరిధిలో దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మంజూరైన1055 యూనిట్స్ ను గ్రౌండ్ చేయాలని దళిత బంధు సాధన కమిటీ నాయకులు పాలడుగు నాగార్జున, బకరం శ్రీనివాస్ అద్దంకి రవి లు కోరారు. దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వము ద్వారా 1050 మంది దళితులను దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేసి ఉన్నారనీ బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేయడం జరిగిందనీ అన్నారు. గ్రామ కార్యదర్శులు ఎంపీడీవోల ద్వారా మున్సిపల్ వార్డు కమిషనర్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులందరికి సమాచారం అందించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తేదీ 08/10/2023 నాడు లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సమావేశపరిచి లబ్ధిదారులను చైతన్యపరిచి ప్రొసీడింగ్స్ ఇచ్చారనీ తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది. మాకు మంజూరైన నిధులను వెంటనే గ్రౌండ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు కత్తుల జగన్ కుమార్, కందుల లక్ష్మయ్య, బొజ్జ వెంకన్న, బదుపుల శంకర్, చింత సైదులు, తలారి పరమేష్,ఆరె కంటి నరసింహా, కందుల రమేష్, ఏపూరి జానయ్య, పాలడుగు ఆంజనేయులు, దాసరి జానయ్య,జె అంజయ్య, కత్తుల చరణ్, కందుల విజయ్,బొజ్జ సైదులు, రత్నగిరి,శ్రీనివాస్, గణేష్, చక్రి,మేడి అశోక్,పెరికె శ్రీను, బొల్లు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన టీపీపీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రోడ్డు భవనాల శాఖ, సినిమా ఆటో గ్రాఫి మంత్రి, స్టార్ కాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటిసారిగా నల్గొండ జిల్లాకు విచేసిన సందర్భంగా మంత్రి ని టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు.లో పృథ్వీరాజ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని దీనికి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని ఇందులో ప్రధానంగా ప్రాజెక్టులు అసంపూర్తిగా నిలిచిపోయారు ముఖ్యంగా ఎస్ఎల్బీసీ టన్నల్ పనులు, ఎడమ కాలువ పరిధిలోని లిఫ్టుల నిర్వహణ, మరమ్మత్తులు, వరద కాలువ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. దీనికోసం ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. పట్టణాల్లో నిలిచిపోయిన అంతర్గత డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిని వెంటనే చేపట్టాలని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యా, వైద్యం, రోడ్లు, ఉద్యోగ అవకాశాలు, కరెంట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం లబ్ధిదారుల నుండి డీడీలు రూపంలో నగదును స్వీకరించిందని ఆ లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని, హామీల అమల కోసం అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డీ.మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు నూకల జగదీష్ చంద్ర, మూడవత్ రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, రాగిరెడ్డి, మంగారెడ్డి, టీ.రామ్మూర్తి, పి.శశిధర్రెడ్డి, వరలక్ష్మి, రేమిడాల పరశురాములు పాల్గొన్నారు.

# ప్రజా వాణి పిర్యాదులు పరిష్కరించాలి

## అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి



**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

ప్రజలందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 4, ఉపాధి కల్పన శాఖ 3, జిల్లా పంచాయితీ కార్యాలయం, మత్స్యశాఖ, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణ

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బిఎల్ఓ ఏపీపి తదితర విషయాలపై సోమవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఎంఆర్సి భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ నిజాముద్దీన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము మరియు ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే స్పెషల్ సమ్మరీ రివిజన్ ఎస్ ఎస్ ఆర్-2 టు ఏర్పాటు చేసి బి ఎల్ ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ప్రతి బి



ఎల్ ఓమీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కోటీశ్వరి ,మాస్టర్ ట్రైనర్స్ రామచంద్రు ,వెంకట్ రెడ్డి ,సైదులు ,శ్రీనివాస్, సూపెర్వైసోర్స్ అక్తర్ అలీ ,రేణుక ,దామోదర్ పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ నిర్మాణానికి జనవరి 2న శంకుస్థాపన: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## చిట్యాల లో ఆయనకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం

**అక్షిత, చిట్యాల:**

చిట్యాల పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి 65 పై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి జనవరి 2న టెండర్ ప్రక్రియ ప్రారంభించి సంక్రాంతి పండుగకు శంకుస్థాపన చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నకరికల్ కు వెళ్తున్న ఆయనకు చిట్యాల పట్టణ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నకరికల్లు అభ్యర్థి వేముల వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. చిట్యాల నుండి భువనగిరి వెళ్లే రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభించి నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పా చిట్యాలలో మరెక్కడ అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. గతంలో చేసిన అభివృద్ధి కన్నా రెట్టింపు వేగంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడల చిన్న మల్లయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కాట%శీ% వెంకటేశం, డిసిసి కార్యదర్శి పో దేవదాం తదితరులు పాల్గొన్నారు..

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**చేర్యాల,డిసెంబర్ 18 అక్షిత ప్రతినిధి:**

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సోమవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో చలో ఢిల్లీ మహాధర్నా కరపత్రాన్ని ఎంఆర్పిఎస్- టిఎస్ రాష్ట్ర కార్యదర్శి కాశపాక రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ డిసెంబర్ 21న తలపెట్టిన జంతర్ మంతర్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రం నలుమూలల నుండి మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేందర్ పిలుపునిచ్చారు. అలాగే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఎస్సీ వర్గీకరణ చేసి పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టేలా చేస్తామని మోసపూరితమైన హామీలతో కాలం వెలదీస్తున్న బిజెపికి మాదిగలు రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని ఇచ్చిన మాట నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గౌరవాధ్యక్షులు బొంబాయి వెంకన్న,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల కృష్ణ, ఎర్ర ఎల్లం, గడ్డం వెంకటేష్,కట్కూరు పరశురాములు, సిద్ధిని రాజమల్లయ్య, మహేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భిక్షంగౌడ్ ఎన్నిక

**అక్షిత, చిట్యాల:**

పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్యాలకు చెందిన సుంకరి బిక్షం గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఓటింగ్ ద్వారా ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తానన్నారు. అలాగే త్వరలోనే అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగేటట్లు కృషి చేస్తానని అన్నారు. సిపిఎస్ రద్దు చేయించి 317 బాధితులకు న్యాయం జరిగేటట్లు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, మల్లికార్జున్, కృష్ణమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, చిట్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు రేపల్లె విజయ్ కుమార్, పంతంగి కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

